నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
17 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



ఆహార పదార్థాలు కల్తీ నిరోధక చట్టం నీరుగారి పోతోంది. దీనివల్ల ఆహార భద్రతకు ముప్పు వాటిల్లింది. త్రాగే ద్రవపదార్థాలు నుండి నిత్యం తినే ఆహార పదార్థాలు యదేచ్ఛగా కల్తీ అవుతున్నాయి. ఈ కల్తీ ని అదుపు చేయాల్సిన ఆ శాఖ అధికారులు లంచాలకు మరిగి నిద్ర పోతున్నారు. కొన్ని చోట్ల కల్తీలు చేస్తున్న వ్యక్తులు దొరికినా అధికారులు నామ మాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గత రెండు మూడేళ్ల నుంచి నమోదైన కేసుల్లో ఎంతమందికి శిక్షలు పడ్డాయి?. ఎంతమంది షాపులను సీజ్ చేశారు? అనే ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం లేదు. నిత్యావసర వస్తువుల్లో కూడా నిత్యం కల్తీ కలుపుతూ అనారోగ్యకరమైన ఆహార పదార్థాలను ప్రజలకు కొంతమంది వ్యాపారులు అంటగడుతున్నా చర్యలు లేవు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆహార పరీక్ష కేంద్రం లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ప్రభుత్వం స్పందించి ఆహార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కార్పొరేషన్ లో, మున్సిపాలిటీల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేదు... పాలు, నెయ్యి, నూనె, ఉప్పు, పప్పు, నిత్యం వంట వండే పదార్థాలు కూడా కల్తీ కావటం దారుణ విశేషం...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# ఆహార భద్రతా నీ అడ్రస్ ఎక్కడ..!?

- కనిపించని కల్తీ నిరోధక చట్టం
- మామూళ్ల మత్తులో అధికారులు
- చోద్యం చూస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు
- నామమాత్రంగా శాంపిల్స్ సేకరణ
- రాష్ట్రంలో కనిపించని ఫుడ్ పరీక్షా కేంద్రం

ఒకవైపు కాలుష్యం కోరసాచి ప్రజల ఆయువును తగ్గిస్తోంది. దీనికి తోడు ఆహార కల్తీ సైతం ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా పరిణమించింది. ముఖ్యంగా వ్యవస్థాగత లోపాలే కల్తీరాయుళ్లకు వరంగా మారుతున్నాయి. ఆహార భద్రతకు సంబంధించి ఆయా జిల్లా లకుఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఇటీవల ర్యాంకులు ప్రకటించింది. ఈ జాబితాలో , ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. ఇటీవలి కాలంలో ఆహార కల్తీ సమస్యఅధికమవుతోంది. చట్ట ప్రకారం ఆహార కల్తీ పెద్ద నేరం. అది రుజువైతే ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కింద కనిష్ఠంగా ఆరునెలలు, గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల దాకా జరిమానా విధిస్తారు. అయితే, కల్తీరాయుళ్లకు శిక్షలు పడుతున్న దాఖలాలు మనకు పెద్దగా కనిపించవు. ప్రజారోగ్యం పట్ల సంబంధిత అధికారుల అలసత్వమే దీనికి కారణం.

**అరకొరగా నమూనాల సేకరణ**

ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐను కొలువు తీర్చారు. విపణిలో విక్రయించే ప్రతి

## డ్రాప్ అవుట్ పిల్లల్ని
# పాఠశాలలో చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆదేశం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

డ్రాప్ అవుట్స్ అయిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించటం జరుగుతుందని, పాఠశాలలో చేర్పించిన పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ తిరిగి వారు డ్రాప్ అవుట్స్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్ జవహర్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి వివరించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్ జవహర్ రెడ్డి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, మహిళా, శిశు సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, అంగన్వాడీ సెంటర్లు, ఫుడ్ ప్రాసెసింగ్ , టూరిజం, ప్రభుత్వ ప్రాజెక్టులకు భూ సేకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో నూరు శాతం ఉండేలా ఐదు నుంచి పద్దెనిమిది సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు విద్యాసంస్థల్లో చదువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలకు, పిల్లలకు రక్తహీనత లేకుండా అవసరమైన పౌష్టికాహారం, వైద్యసేవలు సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నందున క్యాంపుల నిర్వహణకు కలెక్టర్లు మరింతగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాడు-నేడు కార్యక్రమం క్రింద నిర్మిస్తున్న వై.ఎస్.ఆర్ విలేజ్ క్లినిక్ లు, ప్రైమరీ హెల్త్ క్లినిక్ లు, అర్బన్ హెల్త్ క్లినిక్ల మిగతా 3వ పేజీలో

## మాచవరం మండలంలో 1380 తెలంగాణ
# మద్యం బాటిల్స్ స్వాధీనం

- సమాచారంతో పట్టుకున్న విజిలెన్స్
- పల్నాడులో విక్రయించేందుకు తీసుకొస్తున్న అక్రమార్కులు
- కఠిన చర్యలు తీసుకుంటామంటున్న ఎస్పీ రవిశంకర్

మాచవరం ,మేజర్ న్యూస్

అక్రమంగా తెలంగాణ మద్యం పల్నాడులో విక్రయించేందుకు తీసుకొస్తున్న తీసుకొస్తున్న కొందరు వ్యక్తులను ఎస్సీబీ అధికారులు వల్ల పని పట్టుకున్నారు. తెలంగాణ నుంచి పలనాడులోకి మద్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ రవిశంకర్ ఆదేశాలతో మాచవరం మండలం గోవిందపురం సమీపంలో పట్టుకున్నారు. నరసరావుపేట స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సూపరిండెంట్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ సిబ్బంది, గురజాల స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సిబ్బందితో కలిసి అక్రమార్కులను పట్టుకున్నారు. మాచవరం మండలం గోవిందాపురం గ్రామంలో దాడులు నిర్వహించగా, గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రం నుండి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా మాచవరం మండలంలోని గ్రామాలకు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు మిగతా 3వ పేజీలో






- జనం మెచ్చేలా ఉమ్మడి మేనిఫెస్టో
- నేటి నుంచి మిని మేనిఫెస్టోతో ప్రచారం
- 100 రోజుల కార్యాచరణతో గడపగడపకు
- సంక్రాంతి రోజున ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన
- ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటానికి నేతలు
- ప్రస్తుతం 11 అంశాలపై ఆమోద ముద్ర
- ఇప్పటికే జిల్లాలోని సెగ్మెంట్ల వారీగా సమావేశాలు

# టిడిపి, జనసేన అడుగులు

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

ఎన్నికల యుద్ధం మొదలైంది.ఇప్పటి వరకు అధికార పార్టీపై టిడిపి, జనసేన పార్టీలు ఎవరికి వారు పోరాటం చేశారు. ఇక నుంచి కలిసి పోరాటానికి దిగుతోన్న నేపథ్యంలో జనం మెచ్చేలా ఉమ్మడి మేనిఫెస్టో ఉండాలని రెండు పార్టీల అగ్రనేతలు నిర్ణయిం తీసుకున్నట్లు తెలుస్తోంది.ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం సాగించినప్పటికీ, ప్రజల్లోకి వెళ్ళాలంటే ఉమ్మడి మేనిఫెస్టోను ఉండాలన్న భావనతో రెండు పార్టీల మేనిఫెస్టోపై కసరత్తు చేస్తున్నారు.అయితే ఇప్పటికే టిడిపి ఐదు ప్రధాన అంశాలతో కూడిన మేనిఫెస్టోనేను ప్రకటించిన నేపథ్యంలో ఉన్నవాటికే కొన్నఇ ప్రధాన అంశాలను చేర్చి న నేపథ్యంలో ప్రస్తుతం వాటిని ప్రజల్లోకి పంపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పూర్తఇ స్థియి మేనిఫెస్టో ను సంక్రాంతికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం అందుతోంది. ఈనేపథ్యంలో మేనిఫెస్టోలలో ఇద్దరి మధ్య జరిగిన చర్చలలో మేనిఫెస్టోకు సంబంధించి 11 అంశాలకు ఆమోదం లభించినట్లు తెలుసోంది. దీంతో రానున్న వంద రోజులకు ఉమ్మడి కార్యచరణ సిద్దంచేయడంతో పాటుగా మిని మేనిఫెస్టోను గడపగడపకు ప్రచారం చేయాలనినిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఇందులో ప్రత్యేక కార్యాచరణను సిద్దం చేయడానికి ఇప్పటికే జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో టిడిపి, జనసేన కలిసి సమావేశాలు నిర్వహించాయి. కొన్ని నియోజకవర్గాలలో టిడిపి, జనసేన కలిసి తిరగడానికి సుముఖత మిగతా 3వ పేజీలో

## 75త్యాళ్లురు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలం 75త్యాళ్లురు ఉపసర్పంచ్ ఎన్నిక గురువారం గ్రామ సచివాలయంలో జరిగింది. ఎన్నికల అధికారి ఎం ఈ వో ప్రసాదరావు సమక్షంలో వార్డు మెంబర్లు సమావేశమై ఉపసర్పంచ్ గా భూతం నర్సయ్య ను కొల్లి రామలింగారెడ్డి బలపరచగా మిగిలిన వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి,,మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరెడ్డి,,మాజీ వైస్ ప్రెసిడెంట్ వజ్రాల శ్రీనివాసరెడ్డి,,కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,,ఎంపిటిసి అల్లం భవాని ,సర్పంచ్ మేకల పరిసుధకుమారి,,వార్డు సభ్యులు ముక్కాల రాధారాణి,,చెన్నారెడ్డిసుజాత,, పొదిల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న కాలం అంతా రోబోటిక్ డిజిటల్ టెక్నాలజీదే: గోవిందరాజు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రానున్న కాలం అంతా రోబోటిక్ , డిజిటల్ టెక్నాలజీదే అని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు ఆర్. గోవిందరాజు ,,పల్నాడు జిల్లాసైన్స్ ఆఫీసర్ ఏ.మధుకుమార్ అన్నారు. గురువారం 75తాళ్లూరు జడ్ పి హైస్కూల్లో అటల్ ల్యాబ్ ను సందర్శించి ,,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ మరియు పల్నాడు జిల్లా డి ఈ వో ఆదేశాల మేరకు జిల్లాలోని 26 జడ్ పి హైస్కూల్స్ లో ఉన్న అటల్ ల్యాబ్ పనితీరును పరిశీలించి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నూతన టెక్నాలజీని ఉపయోగించి తాము తయారుచేసిన నమూనాలకు స్టార్టప్ ప్రోగ్రాం క్రింద ప్రోత్సాహక నగదు,,పేటెంట్ పొందవచ్చని తెలిపారు. లైఫ్ స్కిల్స్ డెవలప్ చేసుకుని ,,ఇన్నోవేటివ్ స్పిరిట్‌తో విద్యార్థులు ముందడుగు వేయాలని తెలిపా రు. మెంటర్ సుస్మిత ,,సైన్స్ ఉపాధ్యా యులు సుబ్బా రావు,,భాస్కరరెడ్డిలను అభినందిం చారు. ఈ కార్యక్రమ ంలో హెచ్ ఎం అన్నపురెడ్డి శ్రీనివా సరెడ్డి,, పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివా సరెడ్డి పాల్గొ న్నారు.

## మద్యం పట్టివేత ఒకరు అరెస్ట్



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అక్రమంగా తెలంగాణ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు పిడుగురాళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ కొండారెడ్డి గురువారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సూపర్నెట్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎక్సైజ్ పోలీసులు మాచవరం మండలం గోవిందాపురం గ్రామం వద్ద దాడులు నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురు వ్యక్తులను గమనించగా వారిలో ముగ్గురు వ్యక్తులు పారిపోవటం జరిగిందని, తోడేటి రమేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నా మనీ అతని వద్దనున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అతని వద్ద నుండి 1384 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని మూడున్నర లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితుడు రమేష్ తో పాటు పారిపోయిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంకు పట్టం కట్టాలి..!!

### మాజీ మంత్రి "కన్నా" పిలుపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:సత్తెనపల్లి రూరల్ మండలంలోని లక్కరాజుగార్లపాడు గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ", "సూపర్ సిక్స్ పథకాలపై చర్చావేదిక" కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టో లోని" "సూపర్ సిక్స్" పథకాల గురించి ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన ప్రమాణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఘన విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన, స్థానికులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరే శ్వర రావు, లక్కరాజుగార్లపాడు గ్రామ, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత న్యాయవాది పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: కర్నూల్ జిల్లా లో నడిరోడ్డు పై దళిత న్యాయవాది మంద విజయ్ కుమార్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి కి చెందిన పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాది పై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం సత్తెనపల్లిలో విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడారు. తన వృత్తిలో భాగంగా నంద్యాల న్యాయవాది విజయ్ కుమార్ సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగాడాని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకుల అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని అక్కసుతో దాడికి పాల్పడ్డారన్నారు. ఈ ఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ముద్దాయిల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దాడికి నిరసనగా కోర్టు ఆవరణలో "న్యాయదేవత విగ్రహం" వద్ద నినాదాలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు సందెపోగు బాబురావు, బత్తుల ఆది నారాయణ, జొన్నలగడ్డ విజయ్ కుమార్, పూజల చిన్న వెంకట కోటయ్య, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, దివ్వెల శ్రీనివాసరావు, అనుమోలు జయరామ్, బొక్క సంగీతరావు, బత్తిన శ్రీనివాస్ బాబు, ఆర్జికేఎం, నలబోతు వెంకటేశ్వర్లు, ఉల్లం మధు, షేక్.జానీ ఖాజావలి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు ముందు వైకాపా జెండాలు తొలగించాలి

### తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకుల డిమాండ్




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రభుత్వ కార్యాలయాలు ముందు వైకాపా జెండాలను తొలగించాలని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ముందు వైకాపా జెండాల ఆవిష్కరణ తీవ్ర అధికార దుర్వినియోగం ఏటువంటి బాధ్యత లేకుండా విచ్చలవిడిగా వైకాపా జెండా దిమ్మెల నిర్మాణాలు ఎలక్షన్ టైం లో పార్టీ ప్రచారంలో భాగంగా నిర్మించి ప్రజాస్వామ్య పాలనను భ్రష్టు పట్టించారు. అదేవిధంగా మంత్రి అంబటి రాంబాబు నివాసముంటున్న ఇంటికి కూతవేటు దూరంలో సచివాలయ నెంబర్ 13, 14 ముందు వైకాపా జెండాలు తొలగించాలని, లేనిపక్షంలో చట్టపరంగా వెళతామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసి అటు ప్రజాదనాన్ని కార్యాలయాల నియమాలని నష్టపరిచారు . హైకోర్టు కోర్టు మందలించిన వైకాపా ప్రభుత్వ తీరు మారలేదని పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ న్యాయవాదులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేయనున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులు బత్తుల ఆదినారాయణ, అనుమోలు జయరామ్, దివ్వెల శ్రీనివాసరావు, గుంటూరు వసంతరావు, కొల్లా వెంకటేశ్వరరావు, బొక్క సంగీతరావు, షేక్ జానీ ఖాజావలి పాల్గొన్నారు.

## మిరప పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మండలంలోని గుడిపూడి, కంటిపూడి గ్రామాల పరిధిలో ఉన్న మిరప పంటలను ఉద్యాన శాఖ అధికారి సి.హెచ్ జనని గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం మిరప పంటలో బొబ్బర్ తెగులు ఆశించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ వైరస్ తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని, లేత ఆకులు చిన్నవిగా మారి పైకి ముడుచుకుని పడవ ఆకారంలో మారుతాయని, ఈనెలు ఉబ్బి ఉంటాయని చెప్పారు. ఆకుల మీద బొబ్బలు బొబ్బలు ఏర్పడి ముడుచుకుం టాయని, దీని నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు ద్వారా ముందే నివారణ చర్యలు చేపట్టినట్లయితే వైరస్ తక్కువ స్థాయిలో అరికట్టి మిరప పంటను కాపాడుకోవచ్చునని ఆమె సూచించారు. పొలంలో గట్ల మీద కలుపు మొక్కలను నిర్మూలించాలి... వైరస్ సోకిన మొక్కలు ఎప్పటికప్పుడు గమనించి నాశనం చేయాలి....పొలంలో పసుపు రంగు జిగురాటలు ఎకరానికి 20 నుంచి 30 వరకు ఉంచినట్లయితే తెల్ల దోమ ఉనికిని తెలుసుకోవడంతో పాటు కొంతవరకు తగ్గించుకోవచ్చునని చెప్పారు. 5% వేప గింజల కషాయం పిచికారి చేసి తెల్ల దోమ ఉత్పత్తిని నివారించుకోవచ్చునని, పురుగు మందులు ఈ కషాయంలో కలిపి వాడుకోవచ్చు అని ఉద్యాన శాఖ అధికారి జనని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ అధికారి సమంత రెడ్డి, గ్రామ ఉద్యాన శాఖ అధికారి మౌలాలి పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం

రెంటచింతల, మేజర్‌న్యూస్ రెంటచింతల మండల వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి గబ్రూనాయక్ గురువారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెంటచింతల - 5 నుంచి ఎంపీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాముల సంపూర్ణమ్మను వైస్ ఎంపీపీగా బలపరుస్తూ సభ్యులందరూ మద్దతు ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన అందరికీ సంపూర్ణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర యువజన విభాగం నేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి,ఎంపీపీ చౌడేశ్వరి, పూజల రామయ్య, ఎంపీడీవో మహాలక్ష్మి, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కట్టమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విధేయులకు వైకాపాలో గుర్తింపు



రెంటచింతల, మేజర్‌న్యూస్ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన విధేయులకు వైకాపాలో గుర్తింపు ఉంటుందని, వారి సేవలకు గుర్తింపుగా పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీఎం జగన్ వరికపూడిశెల ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు మాచర్ల నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా బహిరంగ సభ అనంతరం రెంటచింతల మండల వైఎస్సార్సీపీ నేతలు పలువురు వైకాపా రాష్ట్ర యువజన విభాగం సభ్యులు మోర్తల ఉమా ఆధ్వర్యంలో పార్టీ అధినేతను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి సుదీర్ఘ కాలం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి పార్టీకి విశేష సేవలందించిన వైకాపా మండల మాజీ అధ్యక్షుడు పూజల రామయ్యను సీఎం జగన్ అభినందించారు. రామయ్య సేవలను పార్టీ వినియోగించుకుంటుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సీఎం జగన్ వారికి సూచించారు. సీఎంను కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి -డాక్టర్ శ్రీనివాస్



గురజాల, మేజర్‌న్యూస్ : శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధ్వత నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఇప్పటికే పల్నాడు ప్రాంతంలో సుమారు 60 నుండి 70 వరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించామని, పల్నాడు ప్రాంతంలో రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని పల్నాడు ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అనిగ్రేస్ వృధాశ్రమంలో పండ్లు పంపిణి



గురజాల, మేజర్ న్యూస్ : సీనియర్ న్యాయవాది కె. కుమారస్వామి జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బట్టు సుందర జ్ఞానమ్మ, సంయుక్త కార్యదర్శి కత్తి చలమరాజు,కోశాధికారి కలివెల ప్రభుదాసు, కర్ర చిన్న కోటేశ్వరరావు, చాగంటి సురేష్,చల్లా తిరుమలేశ్వర, న్యాయవాది గుమస్తాలా ధ్యక్షుడు కర్ర గిరిబాబు, ఆనిగ్రేస్ వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతకాయల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా.. టిడిపి,జనసేన అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తంవ్యక్తం కావడంలేదన్న ప్రచారం కూడా జరుగతోంది.దీంతో టిడిపి నేతలకు కొంత తలనొప్పిగా ఉన్నట్లుగా సమాచారం అందుతోంది.కాగా, ఇలాంటి సహజమేనని అన్నింటిపై కూర్చుని చర్చిచుకుంటే అన్నీ సమస్యలు పరిష్కారం అవుతాయన్న భావనను రెండు పార్టీల సీనియర్ నేతలు వ్యక్తం చేస్తున్నారు.కాగా,టిడిపి,జనసేన ఉమ్మడి మిని మేనిఫెస్టోను 100 రోజుల పాటు గడపగడపకు ప్రచారం చేసేందుకు ఈ నెల (నేడు) 17వ తేదీనుంచి పారంభించేందుకు రెండు పార్టీ నేతలు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతోంది.

**ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటం:**

100 వందరోజుల కార్యాచరణను సిద్ధం చేసుకున్న టిడిపి,జనసేన ప్రజా సమస్యల విషయంలో ఇదే పంథాను అవలంభించాలని నిర్ణంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని భావిస్తోన్న నేపథ్యంలో రెండు పార్టీల నేతలు కార్యకర్తలు ఎవరికి వారు వారి కేడర్‌ను వారు తీసుకురావాలని ఉమ్మడిగా నిర్నక్ష్మీఇంచుకున్నట్లు సమాచారం అందులున్నట్లు తెలుస్తోంది.ఇదిలావుండగా, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, పల్నాడు జిల్లాలో 7నియోజకవర్గాలు ఉన్నఅయి. వాటిలో జనసేన కొరుకునే వాటిని పరిశీలిస్తే, నర్సరావేపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలు ఉన్నట్లు సమాచారం అందులోంది.అయితే మొదటి నుంచి ఈ సీటును ఆశిస్తున్న డాక్టర్ అరవిందబాబుకు ఇవ్వకుండా జనసేనకు కేటాయిస్తే టిడిపి కేడర్ అసంతృప్తి వస్తుందని భావిస్తున్నారు. అదే విధంగా ఇటీవల టిడిపిలో చేరిన కన్నా లక్ష్మినారాయణకు సత్తెనపల్లి ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చారు. ఈక్రమంలో ఆ సీటు జనసేనకు కేటాయిస్తే కన్నాను ఎటు పంపించాలన్న ఆందోళనలో టిడిపి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఉమ్డి గుంటూరు జిల్లాలో ఒక్క తెనాలి మనహా మరో సీటుకు అవకాశం లేదని టిడిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.అది కూడా నాదెండ్ల మనోహర్ కోసం టిడిపి త్యాగం చేయడమేనని టిడిపిలోని కొందరు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**నేటి నుంచి టిడిపి,జనసేన ఉమ్మడి గడపగడప ప్రచారం:**

నేటి నుంచి ఉమ్మడిగా గడపగడప ప్రచారం చేయడానికి రెండు పార్టీల నేతలు సిద్ధమవుతున్నఆరు. ఇప్పటికే అధికార వైసిపి పల్నాడు జిల్లా చేపట్టిన కార్యక్రమాలతో ఆ పార్టీ జోరు మీద ఉన్న నేపథ్యంలో దానికి దీటుగా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉంది. వైసిపి సంక్షేమ పథకాలకు భిన్నంగా టిడిపి,జనసేన మేనిఫెస్టో ఉంటేనే ప్రజామోదం పొందే అవకాశం ఉందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.అయితే ప్రధానంగా అమరావతి రాజధానిగా చేస్తాం మన్న ప్రచారాన్ని ఎక్కువగా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా రైతుకు 20 వేలు, 18 ఏళ్లు నిండిన మహిళకు నెలకు 15 వేల చొప్పున ఇవ్వటం,ఏటా మూడు గ్యాస్ సిలండర్లు ఉచితం,యువత కోసం యువగళం పేరుతో ప్రతి నిరుద్యోగికి ప్రతినెల రూ.3 వేలు నిరుద్యోగ భృతి, ఐదేళ్ళలో 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, బీసీలకు రక్షణ చట్టాన్ని అమలు పరచడం, ఇంటింటికి కుళాయిల ద్వార మంచినీటి సౌకౌర్యం కల్పించడం తదితర అంశాలతో ప్రచారం చేయనున్నారు. మొత్తం మీద అధికార వైసిపి కంటే అధికంగా సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నామని చెపుతున్నారు.

## మాచవరం మండలంలో 1380 తెలంగాణ మద్యం బాటిల్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. మద్యం విక్రయించే నలుగురు వ్యక్తులను తెలంగాణ రాష్ట్రానికి చెందిన1384 మద్యం బాటిళ్లతో పాటుగా గుర్తించారు. సదరు నలుగురు వ్యక్తులలో ముగ్గురు వ్యక్తులు స్పెషల్ ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందిని చూసి అక్కడి నుంచి తప్పించుకొని పారిపోగా ,ఒక వ్యక్తి మాత్రమే పట్టుబడ్డాడు. సదరు నేర స్థలం వద్ద పట్టుబడిన వ్యక్తి పేరు చింతాయపాలెం మండలం చింతిరియాల గ్రామానికి చెందిన గోపి, సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రము. మరియు సదరు పట్టుబడిన వ్యక్తిని విచారించగా పారిపోయిన ముగ్గురు వ్యక్తుల పేర్లు 1. బడుగుల నాగరాజు, నివాసము చింతురియాల గ్రామము చింతలపాలెం మండలం సూర్యపేట జిల్లా తెలంగాణ రాష్ట్రము, 2. తోడేటి గోపి, నివాసము చింతుర్యాల గ్రామం చింతలపాలెం మండలం సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రము, 3. యామని రామకోటయ్య, నివాసము మొర్జంపాడు గ్రామము మాచవరం మండలం పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని తెలిపినాడు. వీరిలో బడుగుల నాగరాజు మరియు తోడేటి గోపి అను ఇద్దరూ తెలంగాణ రాష్ట్రంలోని మల్లారెడ్డి గూడెం లోని శ్రీ సిరి వైన్స్ షాప్ నందు మద్యం కొనుగోలు చేసి తీసుకువచ్చారని, ఆ మద్యాన్ని యామని రామకోటయ్య మాచవరం మండలంలోని అక్రమంగా మద్యం అమ్మే కొందరు వ్యక్తులకు తన మోటారు వాహనంపై రవాణా చేస్తాడని మరియు సదరు మద్యాన్ని పడవలోకి వేయడానికి మరియు దించడానికి కూలీగా తాను వచ్చానని మరియు వీరు కాకుండా చాటపొంగు సురేష్ అనే చింతిరియాల గ్రామానికి చెందిన మగ వ్యక్తి తన పడవపై మద్యాన్ని అవతలి వైపు నుండి నది దాటించి ఈ వైపున దించి మరలా తిరిగి వెళ్లిపోయాడని తెలిపినాడు. అంతట సదరు వ్యక్తిని అరెస్టు చేసి 1384 మద్యం బాటిళ్లను సీజ్ చేసి అతని పై మరియు అతనితోపాటు మద్యం రవాణా సంబంధం ఉన్న మిగిలిన నలుగురు వ్యక్తులతో కలిపి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించారు.ఈ దాడులలో నరసరావుపేట స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సూపరిండెంట్ పిడుగురాళ్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి వారి సిబ్బంది ,గురజాల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# రాజకీయ పార్టీల అభ్యంతరాలు పరిష్కరించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి అందించిన క్లైయిమ్‌లు పెండింగ్ లేకుండా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో బీఎల్వోలతో సక్రమంగా విచారించి ఈ రోల్ లో అప్డేడేట్ అయ్యేలా ఏఈఆర్వోలు, ఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎస్–ఎస్ఆర్ 2024 క్లైయిమ్ ల పరిష్కారం, రాజకీయ పార్టీలు తెలిపిన అభ్యంతరాల విచారణ, ఓటర్ల జాబితాలో ఎనామిలిస్ సవరణలు, డీఎస్ఈ, పీఎస్ఈ ల విచారణ, ఏపిక్ కార్డుల ప్రింటింగ్, డెలివరీ తదితర అంశాలపై జిల్లాల వారీగా రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తో కలిసి పాల్గోన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి 30 రోజులుకు పైన అందించిన అన్ని రకాల క్లైయిమ్ లు పెండింగ్ లో ఉండటానికి వీలులేదని రెండు రోజుల్లో ఖచ్చితంగా పరిష్కరించి ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో 18 సంవత్సరాలు వయస్సు ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఎఈఆర్వోను నియమించి, కళాశాల విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఇంజనీరింగ్, డీగ్రీ కళాశాలలో ప్రత్యేకంగా ఓటరు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అర్హత ఉన్న వారితో ఓటు హక్కుకు దరఖాస్తు చేయించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎనామిలిస్ కు సంబంధించిన జంక్ క్యారక్టర్లు, జీరో డోర్ నెంబరు తదితర అంశాలను డిసెంబరు నాటికి పూర్తి స్థాయిలో ఖచ్చితంగా సవరణ చేసి ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలన్నారు. రాజకీయ పార్టీలు ఓటర్లజాబితా పై తెలిపిన అభ్యంతరాలు, ఇతర పిర్యాదులపై ఎప్పటికప్పుడు విచారణ చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫార్మేట్ లో వివరాలు అందించటంతో పాటు, తీసుకున్న చర్యలపైన నివేదిక అందించాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీలు, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం ఫారంలు సంబంధిత ఓటర్ల ఇంటికి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించే కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని, వారి ఇచ్చిన వివరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని, బీఎల్వోల ద్వారా ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈఆర్వోలు, ఎఈఆర్వోలు ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై ప్రతిరోజు సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులతో సమీక్షించి ప్రణాళిక ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవీంద్ర రావు, లక్ష్మీ కుమారి , నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ కే.లక్ష్మీ శివజ్యోతి , ఆర్డీఓ పి. శ్రీఖర్, డీఆర్డీఏ పీడీ వై.హరిహరనాథ్ , ఏఈఆర్ ఓ తహాశీల్దార్లు సాంబశివరావు, నగేష్, శ్రీకాంత్ , నాగిరెడ్డి , నాసరయ్య , నాంచారయ్య , రత్నం, కళ్యాణి , శర్మ, పద్మనాభుడు, రాంప్రసాద్ , రవిబాబు, గోపికృష్ణ, ఫణీంద్ర బాబు, సిద్దార్ధ , మల్లేశ్వరి , ఇస్మాయిల్ , యంటీయంసీ అదనపు కమీషనర్ హేమమాలిని, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ బి. శ్రీనివాస్, సిటీ ప్లానర్ ప్రదీప్ , డిసిపి కోటయ్య,ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ కళ్యాణి పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్ పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అందజేయలన్నారు. జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ప్రభుత్వ ప్రాజెక్టులకు భూ సేకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డియం అండ్ హెచ్ ఓ డా. శ్రావణ బాబు, సీపీఓ శేషశ్రీ, డీఈఓ శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ, అడిషనల్ డియం అండ్ హెచ్ఓ డా. అన్నపూర్ణ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, టూరిజం అధికారి నాయుడు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా నీ అడ్రస్ ఎక్కడ..!?

(మొదటి పేజీ తరువాయి)



ఆహార పదార్థానికి ఈ సంస్థ అనుమతి పత్రం (లైసెన్స్) తప్పనిసరి. దీని ఆమోదం లేకుండానే నాసిరకం ఆహార పదార్థాలెన్నో అందమైన ప్లాస్టిక్ ప్యాకెట్లలో మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, మూత్ర పిండాలు, చర్మ సమస్యలు తలెత్తుతాయి. దానివల్ల ఎంతో మంది జీర్ణాశయ అల్సర్ల బారిన పడుతున్నారు. కొందరిని క్యాన్సర్లు సైతం చుట్టుముడుతున్నాయి. నాసిరకం సరకులతో కొందరు ఆహార పదార్థాలను తయారు చేసి తక్కువ ధరకే విపణుల్లోకి వదులుతున్నారు. చౌకగా లభిస్తున్నందువల్ల ఎక్కువ మంది వాటికి ఆకర్షితులై రోగాలుకొనితెచ్చుకొంటున్నారు. ఇదిలా ఉండగా డిటర్జెంట్ పొడి, యూరియా తదితరాలు కలిపి కృత్రిమ పాలను తయారుచేస్తున్న ఉదంతాలూ తరచూ ప్రసార మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. తేనెలో బెల్లంపాకం, టీపొడిలో రంపపుపొట్టు, అల్లం పేస్టులో అరటిదువ్వ గుజ్జు, కాఫీపొడిలో చింతపిక్కల పొడి... ఇలా ప్రతిదాన్నీ కల్తీ చేస్తున్నారు. గతంలో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, కిరాణా దుకాణాలు, పాలకేంద్రాలు తదితరాల్లో అప్పుడప్పుడూ తనిఖీలు జరిపేవారు. ఆయా పదార్థాల నమూనాలను తీసుకొని ప్రయోగశాలలకు పంపేవారు. ఆహార పదార్థాల నమూనాలు తీసుకునే అధికారాన్ని వారికి తొలగించి, జిల్లా కేంద్రాల్లో ఉండే గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలో గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లే నమూనాలు సేకరించాలి. సిబ్బంది కొరత కారణంగా ఇది సక్రమంగా సాగడంలేదు. ఇటీవలి కాలంలో రోడ్ల కూడళ్ల వద్ద బిరియానీ, పానీపూరి, బజ్జీల బళ్ల సంఖ్య పెరుగుతోంది. వాటిలో వాడే కారం, నూనెల నాణ్యతను ఎవరూ తనిఖీ చేయడం లేదు.మరోవైపు కొందరు అధికారుల అవినీతి, అలసత్వాలు నమూనా సేకరణనుదెబ్బతీస్తున్నాయి. ఆహార పదార్థాల్లో కల్తీని కనిపెట్టేందుకు ఆకస్మిక తనిఖీలు జరపాలి. కొందరు అధికారులు ముందుగానే సమాచారం చేరవేసి అక్రమార్కులకు సహకరిస్తున్నారు. ముందుగా ఏర్పాటు చేసిన నమూనాలను మొక్కుబడిగా సేకరించి ప్రయోగ శాలలకు పంపుతున్నారు. దానివల్ల ఆహార కల్తీలకు పాల్పడున్న వారు శిక్షల నుంచితప్పించుకొంటున్నారు. జిల్లా కేంద్రంలో పనిచేసే కొందరు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పనితీరువల్లా అక్రమార్కులకు మేలు కలుగుతోంది. సిబ్బంది కొరత సాకుతో ఎక్కువగా కల్తీకి గురయ్యే పాలు, కారం, నూనె, నెయ్యి, తేనెవంటి వాటి నమూనాలను అతి తక్కువ సంఖ్యలో తీస్తున్నారు. వాటిని సకాలంలోప్రయోగశాలలకు పంపడంలేదు. వాటి నుంచి వచ్చిన కల్తీ నివేదికలపై సకాలంలో న్యాయస్థానాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేయడంలేదు. ఒక వేళ నమోదు చేసినా, వాటి పురోగతినీ సమీక్షించడం లేదు. ఇవన్నీ అక్రమార్కులకు వరంగా మారాయి.పటిష్ఠ చర్యలు అవసరంప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఆహార కల్తీని నిలువరించాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఆహార కల్తీ చట్టాలను పటిష్ఠంగా అమలుచేసి, అక్రమార్కులకు శిక్షలు పడేలా చూడటం తప్పనిసరి. అవసరమైతే చట్టాన్ని సవరించి, గతంలో మాదిరిగా మున్సిపా లిటీలు, నగరపాలక సంస్థల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నమూనా సేకరణ బాధ్యతలు అప్పగించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార పరీక్షా కేంద్రం లేకపోవడంతో నమూనాలను హైదరాబాద్‌కు పంపాల్సి వస్తోంది. దానివల్ల అధిక వ్యయం, కాలహరణం తప్పడంలేదు. సర్కారు స్పందించి వెంటనే ఆహార పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజలు సైతం ఆహార కల్తీలపై అప్రమత్తంగా ఉండి, ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలి.

## వైసిపీ దుర్మార్గాల మీద ఉమ్మడిగా పోరాడతాం

### మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో జరుగుతున్న వైసిపి దుర్మార్గాలపై ఉమ్మడిగా పోరాడతామని పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూర పాడు గ్రామంలో శ్రీ సాయి శ్రీనివాస్ కళ్యణ మండపంలో పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ - జనసేన నేతల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ టిడిపి, జనసేన కలయిక విజయానికి నాంది అని అన్నారు.టీడీపీ జనసేన ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోని ముందుకు వెళ్తున్నామని ప్రజలు,కార్యకర్తలు ఉమ్మడి పోరాటాన్ని స్వాగతించాయన్నారు.మేము రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే పొత్తులు పెట్టుకున్నామని రాష్ట్రం నుండి సైకోను వెళ్లగొట్టడం ఖాయమని అన్నారు.పెదకూరపాడు నియోజకవర్గ చరిత్ర లో ఎప్పుడు లేని విదంగా అక్రమార్జనకు పాల్పడిన వ్యక్తి ఇసుకను దోపిడీ చేసి వందల కోట్ల అవినీతి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే శంకరావు అని సామజిక బస్సు యాత్ర పేరుతో అవాస్థవాలు ప్రచారం చేసి జనాలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నాడు, కానీ ప్రజలు ఎంతో తెలివైన వాళ్ళని ప్రజలు అన్ని గమనిస్తున్నారని శంకరావును శంకరగిరి మాన్యాలు పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అమర లింగేశ్వర స్వామికి సంబంధించిన సదావర్తి సత్రం భూములను కాపాడాలని ప్రయత్నిస్తే కరకట్ట కమలహాసన్ చేత కేసు వేయించి స్వామివారి దేవస్థానానికి అన్నదాన కార్యక్రమానికి ఆటకం కలిగించారన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు కారంపూడి విద్యార్థులు ఎంపిక




కారంపూడి రూరల్ మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల అక్టోబర్‌లో నరసరావుపేటలోని శంకర భారతి పురం లో సబ్ జూనియర్ ఖో ఖో జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.ర్యాన్ పాల్, షాన్ వాజ్,అక్షయ్ కుమార్, అర్షిత, అశ్వనిలు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. వీరు ఈనెల 26 నుండి 28 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, స్వర్ణ రాజులు తెలియజేశారు. మంగళవారం పాఠశాల లో విద్యార్థుల కు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# చంద్రబాబు,పవన్‌లు బీసీల ద్రోహులు

-హామీలతో వంచించిన చంద్రబాబు
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్మోహన్‌రెడ్డి:మంత్రి అంబటి
-అన్ని వర్గాలు ఈ ప్రభుత్వానికి అండగా ఉన్నారు.
-పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి




సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యతను, రాజ్యాధికార గౌరవం, హుందాతనాన్ని కల్పించిన ఘనత యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని వైయస్సార్ సిపి కార్యాలయంలో జరిగిన సామాజిక సాధికార (బస్సు) యాత్ర సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఒక్క ముస్లింకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శిం చారు. బాబు, పవన్‌లు బీసీ ద్రోహులని దుయ్య బట్టారు. ఎన్టీఆర్ కన్నా ఆయన అల్లుడు మంచి నటుడని లేని రోగాలను కూడా ఉన్నట్లు నడుస్తున్నాడని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి, అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు..ఇచ్చిన మాటను మంటల్లో కలిపారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, మడమ తిప్పకుండా 97% హామీ లను అమలు చేసిన జగన్మోహన్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన తాలూకా సెంటర్లో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర నిర్వహణకై మీ అందరికీ అవగాహన కలిగించేందుకే ఈ సమావేశం నిర్వహించామని వివరించారు.




బాధ్యతగా అధికసంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత నాలుగున్నరేళ్లుగా బడుగు, బలహీన, పేద, మైనార్టీ వర్గాలకు ఈ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, రాజకీయ ప్రాధాన్యతను, పొందుతున్న పాలాలను వివరించేందుకే ఈ యాత్రని వివరించారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబులు మాట్లాడుతూ ఏ గ్రామంలోనూ ప్రజల నుంచి వ్యతిరేకత కనిపించడం లేదని అన్ని వర్గాల నుంచి ఈ ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, సచివాలయ, సోషల్ మీడియా కన్వీనర్లు.. తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా బొమ్మిన సావిత్రి అల్లయ్య



కారంపూడి రూరల్, మేజర్ న్యూస్: కారంపూడి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా బొమ్మిన సావిత్రి అల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీపీ ఉపాధ్యక్షురాలుగా పనిచేసిన గుండె బోయిన అమృతలక్ష్మి (కారంపూడి వన్ ఎంపిటిసి) అని వార్య కారణాల రాజీనామా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నికనివార్యమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆదేశాలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు దోమ పిడి పి జోసఫ్ కుమార్ ను ప్రొసైడింగ్ అధికారిగా నియమించారు. ఆయన సమక్షంలో ఎన్నిక జరిగింది. కారంపూడి మండలంలో 16 ఎంపీటీసీలు ఉండగా 16 వైసిపి కైవసం చేసుకుంది. ఏపార్టీకి చెందినవారు కావడంతో బొమ్మిన సావిత్రి అల్లయ్య (ఎంపీటీసీ 2)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇలా ఉండగా, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొమ్మన సావిత్రికి పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం జోనల్ ఇంచార్జి & వై.యస్. ఆర్.సి.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి నియామక పత్రం అందజేశారు.

## సీఎం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:పల్నాడు అభివృద్ధికి చేపట్టిన వరికపూడిశెల ప్రాజెక్టు శంకుస్థాపన, పనులు ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులకు గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ కార్యక్రమానికి నియోజకవర్గం, జిల్లా నలుమూలల నుండి అంచనాలకు మించి లక్షమందికి పైగా ప్రజలు భారీగా తరలిరావడం సంతోషకరమన్నారు. పట్టణంలో నూరు పడకల వైద్యశాల, మాచర్ల-తుమ్మూరు కోట, మల్లవరం, కారంపూడి-నర్మాలపాడు, పేటసన్నగండ్ల, పశు వేముల రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించటం, నియోజకవర్గంలో ఇప్పటికే 750 బోర్లు వేయడం జరిగిందని, మరో 1000 బోర్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసామని, బుగ్గ వాగు మంచినీటి పథకానికి నిధులు కేటాయించడం లాంటిదఅంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ భారీ మెజారిటీతో తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, శ్రీనివాసశర్మ, మాజీ చైర్మన్ తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, నాయకులు పఠాన్ అజీజ్, సాయి మార్కొండా రెడ్డి, పోలా శ్రీనివాసరావు, పోలూరి నరసింహారావు, ఎర్రబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, మేకపోతు రామాంజి రెడ్డి, బాలస్వామి రెడ్డి, ఉప్పలపాడు జానీ, నాసర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కలసి పనిచేద్దాం.. వైకాపాను తరిమికొడదాం: ప్రత్తిపాటి, తోట



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: కలసిపనిచేద్దాం.. వైకాపాను తరిమికొడదామని తెలుగుదేశం - జనసేన పార్టీల శ్రేణులకు మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోటరాజ రమేష్‌లు పిలుపునిచ్చారు. చిలకలూరిపేట తెదేపా కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి అధ్యక్షతన తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇరు పార్టీలు కలవాలని ఈ అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని, అరాచక పాలనను తరిమికొట్టాలనేదే తెలుగు ప్రజల ఆకాంక్ష అని ఆయన స్పష్టం చేశారు. ఇరుపార్టీలు కలిసి పోటీచేసి వ్యతిరేక ఓటు చీలకుండా నియంత జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని 5కోట్లమంది ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఏ తప్పుచేయని చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని అలాంటి సమయంలో పవన్ చంద్రబాబును కలిసి పొత్తుపై ప్రకటన చేసి జగన్‌రెడ్డికి నిద్ర లేకుండా చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా-జనసేన కూటమి విజయం ఇప్పటికే ఖాయమైందని, అది ఎలాంటి ప్రభంజనంతో అన్నది ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల చేతుల్లోనే ఉందన్నారు. వైకాపా ప్రయత్నాల్ని ఇరు పార్టీల శ్రేణులు ఒమ్ము చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపుబావుటా ఎగరేయాలి. అదే సమయంలో వైకాపా ప్రచారం చేస్తున్న వదంతులు, తప్పుడు వార్తలు, చిచ్చురేపే విద్వేష వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇరుపార్టీల నాయకులకు ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో మరింత మమేకమై పని చేయడానికి ఇప్పటికే ఏర్పాటు చేసిన ఇరుపార్టీల సమన్వయ కమిటీల సమావేశాల్లో అన్ని విషయాల్లో చర్చిస్తున్నామని, ఆ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. తెలుగుదేశం ఇప్పటికే సూపర్ సిక్స్ అని 6హామీలు ప్రకటించింది. వాటితో పాటు జనసేన ఆలోచనల మేళవింపుగా కూటమి మేనిఫెస్టో రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఈ నిరంకుశ, రాక్షస పాలన పోవాలి, ప్రజలు మళ్లీ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ఇప్పుడు అందరి ఉమ్మడి లక్ష్యమని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు - పవన్ నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పరుగులు తీయించే ఆ క్షణం కోసం శ్రమిద్దాం, రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రను లిఖిద్దామని పిలుపునిచ్చారు.

# కృష్ణాజిల్లాలపై కేంద్ర ప్రభుత్వ గజట్ ను ఉపసంహరించుకోవాలి : పుప్పాల సత్యనారాయణ



పొన్నూరు మేజర్ న్యూస్ : కేంద్రం ప్రభుత్వం కృష్ణా జలాలపై విడుదల చేసిన గెజిట్ ను ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు గురువారం స్థానిక సిపిఐ ఆఫీసు నందు గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పొన్నూరు పట్టణ సిపిఐ కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసే విధంగా ప్రవేశాపెట్టిన గెజిట్ను ఉపసంహరించుకోవాలని ఈనెల 20,21 తేదీలలో విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణా జలాల పునః పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే విధంగా ఉందని, రైతాంగాన్ని నష్టప రిచే గెజిట్ నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం తక్షణ మే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని విడదీసేటప్పుడు బిజెపి పార్టీ ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మబలికి ప్రత్యేక హోదా కానీ నిధులు కానీ ఇవ్వకుండా అన్యాయం చేస్తూ ఇప్పుడు తెలంగాణలో ఓట్లు దండుకోవటం కోసం తెలంగాణకు మేలు చేసే విధమైన కృష్ణ జలాల గెజిట్ ప్రవేశపెట్టటం అన్యాయం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం సాగు నీరు ఇవ్వక పోవటం వలన సుమారు 450 మం డలాలలో పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం 40 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పొలాలు బీడు పొలాలుగా మారిపోయాయని రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయే ప్రమాదం ఏర్పడిందని పలనాడు కోనసీమ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లోని భూములు బీడు భూములుగా ఎడారులుగా మారుతున్న వైనం రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానీ పట్టడం లేదని రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్షలో రైతులు కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయుసి పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజులు ఆరేటి సురేష్ దేవరపల్లి దావీదు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహార నాయుడు



పెదకాకాని మేజర్ న్యూస్ : గురువారము ఉదయం శ్రీ భ్రమరాంబసమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు దర్శించుకున్నారు. దేవస్థానము వారు సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి అభిషేకము శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమ పూజ జరిపించుకున్నారు. ఆలయ వేదపండితులు, అర్చకస్వాములు మేయర్‌కు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ సిబ్బంది శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదమును అందజేసినారు.

# దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని కొత్త లాకులు వద్ద మూడు దశాబ్దాల పైబడి నిర్మించిన మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నది. 1993 ఆగస్టు 4వ తేదీన శంకుస్థాపన చేసి ఆలయ నిర్మాణం చేపట్టి 30 సంవత్సరములకు చేరడంతో ఆలయం నేడు సర్వాంగ సుందరంగా తీర్చబడి అయ్యప్ప స్వామి భక్తులు ఇతర స్వాములు ప్రజలసే కిలకలాడుతూ ఉంటుంది. ప్రతినిత్యం ధూప దీపారాధనలు, అభిషేకాలు మెట్లు పూజ ,పడి పూజలతో అయ్యప్ప స్వాములు రద్దీగా ఉంటుంది .ప్రతి ఏడాది స్వామి ఆలయంలో పడిపూజ మహోత్సవ కార్యక్రమం.ను నిర్వహించడమే కాకుండా డిసెంబర్ నెలలో జరిగే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుక.లను ఘనంగా నిర్వహిస్తున్నారు .షష్టి సందర్భంగా ఆనాటి నుండి ఈనాటి వరకు వేలమంది అయ్యప్పలు, భవానీలు, శివ స్వాములు ,ఆంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములు పాల బిందెలతో పాల కావడేలతో ఊరేగింపు, నిప్పులు మీద నడక తదితర కార్యక్రమాలతో పురవీధుల్లో అయ్యప్పలు ఊరేగింపుగా తరలి వెళ్లడంతో అయ్యప్ప ఘోష గ్రామంలో మారుమోగుతుంది. మూడు దశాబ్దాల నుండి ఆలయం దినదినాభివృద్ధి చెందు తుంది. అయ్యప్పలకు శ్రీ మణికంఠ అయ్యప్పస్వామి దేవాలయం రాను రాను ఆధ్యాత్మికతకు నెలవుగా మారుతుంది. దేవాలయమునకు చుట్టుప్రక్కల జలజల పారే సెలయేరు లాగా కాలువలు ,ఆ ప్రక్కనే ప్రధాన రహదారిగా పేరుందిన విజయవాడ తెనాలి రహదారి, రహదారి వెంబడిని ఆహ్లాదకరంగా పచ్చ పచ్చని పైరుగాలులను ఆస్వాదించే గ్రామపంచాయతీ పార్కు ఉండడంతో భక్తులు అయ్యప్ప స్వాములు పరవశించి పోతున్నారు. వాతావరణం కలుషితం కాకుండా అయ్యప్పలు స్నానమాచరిం. చే 0దుకు కేరళ తరహాలో ఎప్పటికప్పుడు కాలువ.లో గలగల పారే గోదావరి జలం పారుదల కావడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత . కాలువల మధ్యనే ఆలయం నిర్మాణం కావడంతో చుట్టుప్రక్కల. స్వచ్ఛమైన నీరు పారుదల అవుతుంది. ఆలయంలో జరిగే ఉత్సవాలకు 18 మెట్లు ఏర్పాటు చేయటం ఓ ప్రత్యేకతగా ఉంటుందని ఆలయ పూజారి రవిరాజా శర్మ తెలిపారు .దీనికి తోడు ఆలయం ఆవరణలో దాతల సహకారంతో శనీశ్వరాలయం రాహు కేతువుల విగ్రహాలుకూడా ఏర్పాటు చేయదంతో నిత్యం భక్తులు ప్రజలు అయ్యప్పలు శరణం అయ్యప్ప శరణం అయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప తదితర ఉచ్చారణలతో గ్రామం మారుమోగుతుంది . ఆలయం పరిసర ప్రాంతాల్లో ప్రాంతాల్లో కూడా అయ్యప్ప స్వామి వేడుకలు ,అయ్యప్ప నామస్మరణలతో హోరెత్తుతుంది .1994 లో నిర్మించిన దేవాలయం కావడంతో మండల పరిధిలోని గ్రామాల నుండే గాక ఇతర మండల 0లోని గ్రామాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్పలు. తరలి రావడం విశేషం .ఈనెల నవంబర్ 16 గురు వారం నుండి మెట్లు పూజ 26న పౌర్ణమి సంద ర్భంగా దీప మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ అర్చకులు రాజా శర్మ తెలియజేశారు .ఆలయంలో మెట్ల పూజ కార్యక్రమం నుండి సుబ్రహ్మణ్య స్వామి షష్టి వరకు ఆలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది. దిన జనాభివృద్ధి చెందుతున్న శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయమునకు దాతలు భక్తులు, అయ్య ప్పలు, మరింత మంది ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తే ఆలయం మరింతగా అభివృద్ధి చెందడంతో పాటు గ్రామంలో మరింత ఆధ్యాత్మికత వెళ్ళు వె త్తడంలో ఎటువంటి అతిశక్తి లేదనిపిస్తోంది.

# మండల అధ్యక్షురాలుగా పద్మావతి ఏకగ్రీవం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం అధ్యక్షురాలుగా ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ ఎన్నిక జరిగింది. మొత్తం ఏడుగురు ఎంపీటీసీ సభ్యుల్లో పద్మావతి ఒక్కరే ఎంపీపీ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె ఎన్నిక ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. గతంలో ఎంపీపీగా ఉన్న దివ్య రాజీనామా చేయడంతో ఎంపీపీ పదవి ఖాళీ ఏర్పడింది. ఈమె రెండున్నర సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎంపీపీ పద్మావతిని జి డి సి సి బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము, జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, వైకాపా నాయకులు వెంకటప్పా రెడ్డి, యోగేశ్వర రెడ్డి, అభినందించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వజ్ర శ్రీ, ఎంపీడీవో ఆదినారాయణ రావు, వైస్ ఎంపీపీ దర్శి సుజాత, ఎంపీటీసీ కాకాని రమేష్, భూలక్ష్మి, మాజీ ఎంపీపీ దివ్య, ఈవో పి ఆర్ డి శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ వెంకట్, వైకాపా నాయకురాలు పిల్లి మేరీ, మొవ్వ బుజ్జమ్మ, దగ్గుల మల్లికార్జున రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఎంపీపీని అభినందించారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఈ కలయిక : మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ మొహమ్మద్ నసిర్ గారి ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది రాబోయే రోజుల్లో ఇరు పార్టీలు కలిసి ప్రజల్లోకి వెళ్లే విధంగా భవిష్యత్ కార్యాచరణను చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన గుంటూరు తూర్పు సమాన్వయ కమిటీ ఇంచార్జి నేరెళ్ల సురేష్ గారు ,టీడీపీ రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్ గారు, చిట్టబత్తిన శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ గారు, జాగర్లమూడి శీను గారు, జనసేన నాయకులు మార్కండేయులు, నాగవల్లి మరియు టిడిపి మరియు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకోవడానికి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికలకు వెళ్ళబోతు న్నారని ప్రజల్లో చైతన్యాన్ని నింపి రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడపడానికి టిడిపి జనసేన పార్టీ లు కలిసి పనిచేయబోతు న్నాయని.. అలాగే ము ఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈరోజు టిడిపి జనసేన సమ న్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిం దని రాబోయే రోజు ల్లో చేపట్టబోయే కార్యక్రమా లపై అజెండా లను చర్చించుకోవడం జరిగిందని ఇరు పార్టీల వారు ఉమ్మడిగా వార్డుల్లో ఓటర్ల జాబితా వెరిఫికే షన్ కార్యక్రమాల్లో, ఇరు పార్టీల్లోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల విభాగాల్లో ఏ కార్యక్ర మాలు జరిగినా కలిసి పాల్గొంటారని ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించు కుంటారని ప్రభుత్వ వైఫల్యం ఎండగాడుతో ఏ కార్యక్రమం చేసిన ప్రతి ఒక్క టిడిపి నాయకుడు జనసేన నాయకుడు తప్పనిసరిగా పాల్గొంటారని గుంటూరు తూర్పులో వైసిపి నాయకులను ఈ సారి ఇంటికి పంపుతా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రగొపు నాగేశ్వరావు, యాల్లావుల అశోక్ గారు, బత్తిన శంకర్, వేములకొండ శ్రీనివాసరావు, శ్రీను నాయక్, గుడిపల్లి వాణి, విజయలక్ష్మి, జమీర్, మహంకాళి నరసింహ రావు, కొనకళ్ళ సత్యం, కేఎపీ హుస్సేన్, ముకుందరావు, అన్వర్, రఫీ, మల్లంపూడి శ్రీనివాసరావు, గొల్ల ప్రభాకర్, మురళి, నరేంద్ర, సురే శ్రీను, పాటిబండ్ల బలరాం, అబ్దుల్ సలీం, హఫీజ్, అరవపల్లి శ్రీని వాసరావు, జాబి, ఉస్మాన్, జనసేన నాయకులు – రోశయ్య,కిషోర్ కుమార్, నాగమల్లేశ్వరరావు, రేణుక రాజ్,, అల్లా నాని, హరిసుందర్,ఆకుల ప్రసాద్,నరేష్, దుర్గాప్రసాద్, సోమశేఖర్, జడ సురేష్, కార్తీక్, సుధా నాగరాజు, బిందెల నవీన్ బాబు, రమాదేవి, సుజాత, నాగేంద్ర, శాంతి కుమార్ పాల్గొన్నారు

# సెల్ ఫోన్ బాధితులకు 110 ఫోన్లు అందించిన ఏఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లాలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు పోలీసులు తిరిగి వారి ఫోన్లను అందించే ప్రక్రియ కొనసాగుతోంది. అడ్మిన్ ఏ ఎస్ పి, ఐటీ కోర్ నోడల్ అధికారిని సుప్రజ ఆధ్వర్యంలో గురువారం ఫోన్లు పంపిణీ జరిగింది. సుమారు రూ.30 లక్షల విలువైన 110 ఫోన్లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుప్రజా మాట్లాడుతూ సెల్ ఫోన్లు పోయిన వెంటనే బాధితులు ఐ.ఎం.ఐ వివరాలను నేరుగా 8688831574 అను వాట్సప్ నెంబర్ కు పంపించాలి అన్నారు. ఐటీ కోర్ సిబ్బంది సహకారంతో వారి సెల్ ఫోన్లు గుర్తించటం జరుగుతుందని సూచించారు. నేపాల్, మహారాష్ట్ర ఝార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా ఫోన్లు తెప్పించినట్టు ఏఎస్పి పేర్కొన్నారు. ఫోన్లు స్వీకరించిన బాధితులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇక దొరకదు అనుకున్న తమ విలువైన ఫోను తిరిగి పొందటం ఆనందకరమని అన్నారు. కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి శ్రీనివాసరావు, మహిళా ఎస్సై రమాదేవి, ఐటీ కోర్ ఎస్సై శ్రీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రలో నిర్మాణ వ్యయం తక్కువ అవుట్ డోర్ లోకేషన్లు ఎక్కువ



తెనాలి,మేజర్ న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ లో సినిమా నిర్మాణాలకు వ్యయం తక్కువ అవుతుందని అవుట్ డోర్ లొకేషన్లు ఎక్కువగా ఉన్నాయని సినీ దర్శకుడు, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపకుడు దిలీప్ రాజా తెలిపారు.స్తానిక మా – ఎపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రలో లొకేషన్లు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.లంబసింగి, అరకు లోయ, విశాఖ పట్నం ఎఱ్ఱకొండలు, కొండవీడు, నిజాంపట్నం హార్బర్,లోయలు, జలపాతాలు, కొండలు, అటవీ ప్రాంతం,అందమైన లంక గ్రామాల పంటలు ఇలా ఎన్నో అవుట్ డోర్ లోకేషన్లు సినిమా స్థాయిని పెంచడానికి దోహద పడతాయని ఆయన పేర్కొన్నారు. అతి తక్కువ బడ్జెట్ తో సినిమాలు నిర్మించే భోజ్ పురి నిర్మాతలకు ఆంధ్ర ప్రదేశ్ వరప్రసాదం అన్నారు.అందుకే తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళీ, భోజిపురి నిర్మాతలను ఆంధ్రలో సినిమాలు నిర్మించడానికి మా – ఎపి ఆహ్వానం పలుకుతోందని దిలీప్ రాజా చెప్పారు. మా – ఎ పి సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ ఆయా నిర్మాతలు తెనాలిలోని మా – ఎపి కార్యాలయానికి సంప్రదిస్తే తాము అందుబాటులో వుండి తగిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.విజయవాడలోని ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ముందుగా నిర్మాణ సంస్థల వివరాలను నమోదు చేస్తూ రాష్ట్రంలో ఏయే లొకేషన్లు అవసరమో లిఖితపూర్వకంగా కోరితే లొకేషన్ లకు ఉచిత అనుమతులను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన సూచించారు.సమావేశంలో ఉత్తర ప్రదేశ్ నటుడు అమీర్ చౌదరి పాల్గొన్నారు.

## చైర్మన్ ను అభినందించిన సంధ్యారాణి దంపతులు



తెనాలి,మేజర్ న్యూస్ : మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన తాడిబోయిన రాధిక రమేష్ ను మున్సిపల్ కార్యాలయంలో గురువారం 32వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి దంపతులు రాజేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.బీసీలకు అవకాశం కల్పించిన శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన అమరావతి లోని తాళాయపాలెం పెద్దలంకలో పేకాట స్థావరాలపై పోలీసులు గురువారం మెరుపు దాడి చేశారు పేకాట ఆడుతున్న 32 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు ఈ మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్లో సీఐ ఆనందరావు విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా తాళ్లాయపాలెం పెద లంకలో పేకాట నిర్వహిస్తున్నట్లు మాకు సమాచారం వచ్చింది దీంతో అప్రమత్తమైమా సిబ్బందితో కలసి పేకాట స్థావరంపై దాడి చేయగా 30మంది పేకాట రాయుళ్లు,ఇద్దరు పడవ నడిపేవారిని అరెస్ట్ చేశాం అని తెలిపారువారి వద్ద నుండి 4 లక్షల 35వేల 500రూపాయల నగదు ,32 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నాము అన్నారుఈ పేకాట నిర్వహణ వెనుక ఏటువంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేదు, అని తాడేపల్లి తుళ్లూరు మంగళగిరి కృష్ణా జిల్లాలో చెందినవారు పేకాట ఆడుతున్నట్లు తెలిపారు ఎటువంటి రాజకీయ నాయకుల ప్రమేయం దీంట్లో లేదని తెలిపారు. పడవల్లో పెద లంకలోకి వెళ్లేందుకు ...పడవ నడిపే వారికి పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి పేకాట నిర్వహిస్తున్నారుఅనిఅన్నారు. తుళ్ళూరు మండలంలో ఏటువంటి అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదుఅని నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని హెచ్చరించారు.

## తక్కెళ్ళపాడు ఉప సర్పంచ్ గా మోపర్తి వేణు కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా మోపర్తి వేణు కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు గత పంచాయతీ ఎన్నికల్లో 8వ వార్డు నెంబర్గా వేణు కుమార్ గెలిచారు గురువారం పంచాయతీ సర్పంచ్ కూచిపూడి రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు నూకవరపు ప్రియాంక మనుబోతుల కోటేశ్వరి నందిపాటి ప్రసాద్ రావు మోపర్తి రాధా లక్ష్మి చినోతు పద్మ వేలినేని శ్రీనివాసరావు గూడూరునాగ మణి కొర్రపాటి మల్లికార్జున రావు కూచి పూడి నాగేశ్వరరావు కె శివయ్యలు మోపర్తి వేణు కుమా ర్ను ఉప సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు ఎన్నికల అధికారి గా మం డల విద్యాశాఖ అధికారి బలిరాం వ్యవహరించగా కార్యాలయ అధికారులుగా ఇన్చార్జి ఈవో పిఆర్డి షేక్ మహబూబ్ సుభాని పంచాయతీ కార్యదర్శిగా హరిబాబు పాల్గొన్నా రు ఇప్పటివరకు ఉపసర్పంచ్గా వ్యవహరించిన వేలినేని శ్రీనివాస రావు రాజీనామా చేయడంతో ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఈ ఎన్నిక జరిగింది గ్రామంలో సౌమ్యుడుగా అందరితో కలుపుగోలుతనంగా ఉండే మోపర్తి వేణు కుమార్ గ్రామ ఉపసర్పంచి గా ఎన్నిక కావ డంతో పలువురు ఆత్మీయులు అభిమానులు గ్రామ స్తులు హర్షం వ్యక్తులు వ్యక్తం చేశారు ఉప సర్పంచ్ ఎన్నిక అనంతరం మోపర్తి వేణు కుమార్ గ్రామం లోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్ర దేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి మోపర్తి వేణు కుమార్ ను దుశాల్వతో సత్కరించి మాట్లాడుతూ తక్కెళ్ళపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని రాజకీయాలకతీతంగా అభివృద్ధి జరగాలని కోరారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలిలేని శ్రీనివాసరావు గోగినేని అమరేంద్ర బైరపునేని నరసింహారావు మోపర్తి సంజీవ్ కుమార్ బసవయ్య మాచవరపు మల్లికార్జునరావు సుశీల్రావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆలపాటి సంపత్ లు మోపర్తి వేణు కుమార్ ను పూలమాలలతో అభినందించారు

## గోరంట్లలో దీక్షాపరులకు చద్ది కార్యక్రమం ప్రారంభం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గోరంట్ల గ్రామ మెయిన్ రోడ్ నందు గల ప్రసంన్నాంజనేయ స్వామి దేవాలయంలో గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించిన స్వాములకు చద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దర్మచరణ్ హాజరై అయ్యప్ప స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి దీక్ష స్వీకరించిన స్వాములకు చద్దిని వడ్డించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ మాల ధరించిన స్వాములకు చద్దిని ఏర్పాటు చేయడం మహా భాగ్యమన్నారు. నగరంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలకు దాతల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాలను మహా యజ్ఞంలా భావించి అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారని తెలిపారు. ఈ ఆధునిక కాలంలో ఆధ్యాత్మికత ఏంతో మనశ్శాంతిని అందిస్తుందన్నారు. దైవ గ్రంధాలు మనకు ఏంతో ఓర్పును, సహనాన్ని అందచేసి సన్మార్గంలో నడిచేందుకు దోహద పడతాయన్నారు. అన్నదాన కార్యక్రమాలలో స్థానిక యువత ప్రధాన పాత్ర పోషించి, సేవా కార్యక్రమాల్లో ముందుండి విజయవంతంగా నడిపించాలన్నారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ స్వాములకు చద్ది కార్యక్రమం ప్రతి ఏడాది ఏర్పాటు చేస్తున్నామని, గోరంట్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో నివసించే స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాలచలం మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, యర్రంశెట్టి సూరి, పులి శివకోట య్య, చిల్లర శ్రీనివాస్, గుడి సతీష్ కుమార్, తోట రంగారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో ఘనంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ ..దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం గ్రంథాలయోద్యమకారుల సంస్మరణ సభను బ్రాంచ్ లైబ్రరీ బి జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా డాక్టర్ జంపాల మురళీకృష్ణ,(ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాదులు పాల్గొన్నారు. గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేందుకు ప్రజలను విజ్ఞానవంతులను చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయ యాత్రను చేపట్టార న్నారు. తద్వారా గ్రామాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసినందున గ్రంథాలయ పితామహుడుగా అయ్యంకి వెంకట రమణయ్యను కీర్తిస్తున్నారని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పలువురు గురించి గ్రంథాలయాలకు చేసిన కృషిని విద్యార్థులకు ,పాఠకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఏ .భూషయ్య. విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం - జర్నలిస్టులు పుస్తక ఆవిష్కరణ



మంగళగిరి మేజర్ న్యూస్: జర్నలిస్టులు మనసా, వాచా, కర్మణా వారి సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయలే తప్ప నాయకుల మెప్పు కోసమో, పార్టీల మెప్పు కోసమో, యాజమాన్యాల మెప్పు కోసమో పని చేస్తే అది జర్నలిజం కాదని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం –జర్నలిస్టులు అనే పుస్తకాన్ని గురువారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, జర్నలిజం హెచ్ ఓడి డాక్టర్ అనిత , ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ... పుస్తకం సమా జాన్ని మార్చే శక్తి కలిగిందని, అయితే నేడు సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత పుస్తక పఠనం లేకుండా పోయిందన్నారు. పుస్తకం చాలా గొప్ప మార్పులు తీసుకువస్తుందని, నేడు అటు వంటి పుస్తకాలు కను మరుగు అవుతున్నాయన్నారు. ఇటువంటి తరు ణంలో సీనియర్ జర్నలిస్ట్ ఈ పూరి రాజారత్నం జర్నలిస్టులు పడే కష్టాలు జర్నలిజంలో జరిగే తప్పు ఒప్పులను కూడా తాను రచించిన పుస్తకంలో ఎత్తి చూపడం గొప్ప సాహసం అన్నారు. ప్రజాస్వా మ్యంలో నాలుగవ స్తంభం జర్నలిజం అని, అటు వంటి జర్నలిజానికి సమాజాన్ని మార్చే శక్తి ఉంద న్నారు. జర్నలిజం వృత్తిని ఎన్నుకున్నాడు అంటే అతను ప్రశ్నించే వ్యక్తి అని, అన్యాయాలను, అక్ర మాలను ప్రశ్నించే వ్యక్తే జర్నలిస్ట్ అన్నారు. అటు వంటి ప్రశ్నించే గుణం కలిగిన జర్నలిస్ట్లు కష్టన ష్టాలను ఓర్చుకొని వృత్తిలో కొనసాగడం అభినంద నీయమన్నారు. జర్నలిజం కంటే రాజకీయాలు చేయడం తేలిక అన్నారు. జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఇటువంటి పవిత్ర జర్నలి జం వృత్తిలోకి కొందరు ప్రవేశించి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నార న్నారు. ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్తంభం జర్నలిజం అని, అటు వంటి జర్నలిజం వృత్తిలో కొనసాగడం అభినందనీ యమన్నారు. జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టలు పాల్గొన్నారు. అనంతరం పుస్తక రచయిత ఈపూరి రాజా రత్నం ను వక్తలు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరిం చారు. అదే విధంగా పలువురు సీనియర్ జర్నలిస్ట్ లకు వక్తలు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

# రాజకీయ లబ్ధి కోసమే వరికపూడి సెల శంకుస్థాపన: జూలకంటి



మాచర్ల, మేజర్ న్యూస్: రాజకీయ లబ్ధి కోసమే వైసిపి ప్రభుత్వం వరికెపుడిసెల శంకుస్థాపన కార్యక్రమం చేపట్టిందని మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆరోపించారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మొదటగా మీడియా మిత్రులందరికి జాతీయ మీడియా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తండ్రి చేసిన శంకుస్థాపనను మరలా కొడుకు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.చంద్రబాబు నాయుడు ఎటువంటి అనుమతులు లేకుండా శంకుస్థాపన చేశారని సీఎం ఆరోపించడం హాస్యాస్పదం అన్నారు.2008 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏ అనుమతులు తీసుకొని శంకుస్థాపన చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల తర్వాత శంకుస్థాపన పనులు చేపడితే అది అభివృద్ధి అని సీఎం ఆనాడు అన్నారు. ఈనాడు సీఎం 6 నెలలలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టే శంకుస్థాపన చేపట్టారా అని, ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి రాజకీయ లబ్ధి కోసం ఇతరులపై నిందలు వేయడం సరైనది కాదని ఆరోపించారు. నారా చంద్రబాబు నాయుడు వరికెపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన చేపట్టి టెండర్లు కూడా పిలిచారని ఆయన గుర్తు చేశారు. పులివెందులలో నీళ్లు ఇచ్చిన పార్టీ టిడిపి పార్టీ అని ఆయన గర్వంగా చెప్పారు. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఈ నాలుగున్నర సంవత్సరాలలో గుర్తురాని ఎన్నో అభివృద్ధి పనులను గురించి మొన్న సీఎంకు వివరించడం ప్రజలను మోసం చేయడం కాదా అని సూటిగా ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన ఎన్నో ప్రాజెక్టును ఆపివేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ప్రశ్నించిన వారిని శిక్షించడం, అనుమతులు లేకుండా కొండలు తవ్వడం,గనులు తవ్వడం,ఇది కాదా మాచర్ల శాసనసభ్యులు అవినీతికి నిదర్శనం అని అన్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ నాలుగున్నర సంవత్సరాలలో అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రాబోవు ఎన్నికలలో ప్రజలకు అండగా ఉండడానికి ప్రజల పక్షాన పోరాడడానికి టిడిపి,జనసేన కలిసి పనిచేస్తాయని ఆయన తెలిపారు. పట్టిసీమ కాదు వట్టి సీమ అని ఆనాడు వైసిపి ప్రభుత్వం ఎద్దేవా చేసిన పట్టిసీమే ఈనాడు దిక్కు అయిందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ వైసిపి ప్రభుత్వం మీటింగులు పెట్టినా కరెంటు ఉండదు, స్కూళ్లు ఉండవు,షాపులు ఉండవు అని ఆయన మండిపడ్డారు. సీఎం జగన్ వెన్నుపోటు గురించి మాట్లాడడం సిగ్గుచేటని వైయస్ రాజశేఖర్ రెడ్డికి జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచింది సొంత బాబాయిని హత్య చేయించిన నీది వెన్నుపోటు రాజకీయం అని నువ్వు వెన్నుపోటు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని అన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టని వాడు పినతల్లికి బంగారు గాజులు చేయించాడంటూ సీఎం జగన్ మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని,సొంత తల్లిని చెల్లిని , సొంత ఊరిని పట్టించుకోని నువ్వు రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయగలవని ఆయన ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని గురించి మాట్లాడేందుకు ఎక్కడికైనా చర్చకు మేము సిద్ధమని వైసిపి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వర్షాలు లేక పలనాడు ప్రజలు కరువుతో అల్లాడిపోతుంటే సీఎం జగన్ కరువు మీద మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈనెల 15వ తేదీన జరిగిన సీఎం సభకి మద్యం డబ్బులు ఏరులై పారిందని ఎద్దేవ చేశారు. కేవలం బలప్రదర్శనకి మాత్రమే నిన్నటి సభ పనికొచ్చిందని దానివల్ల రైతులకు ఒరిగేదేమీ లేదని అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ రైతు నాయకులు గోగుల సీతారెడ్డి,బీసీ జిల్లా అధ్యక్షులు మున్నా రాంబాబు యాదవ్,పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు నాగూర్ భాష, మాచర్ల మండల అధ్యక్షులు వీరస్వామి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బందారు కృష్ణవేణి, మధు యాదవ్,మైన,బాల శౌరి,వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్య పెట్టేందుకే శంకుస్థాపన: జనసేన



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజలను మభ్యపెట్టేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని మాచర్ల జనసేన నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం గురించి జనసేన నాయకులు పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహరి మాట్లాడుతూ ఎన్నికలకు 6 నెలల ముందు హడావుడి శంకుస్థాపన కార్యక్రమాలను నమ్మకూడదని గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరికపూడి సెలకు శంకుస్థాపన చేశారని, ఇప్పుడు ప్రాజెక్టు పనులు ప్రారంభించాల్సింది పోయి మరలా శంకుస్థాపన ఏంటని ప్రశ్నించారు. కనీసం ముఖ్యమంత్రి వరికపూడిసెల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించకుండానే మాచర్ల పట్టణంలో ఆర్భాటంగా శంకుస్థాపన కార్యక్రమం ఏంటని, తాడేపల్లి నుంచే స్విచ్ ఆన్ చేస్తే సరిపోయేది కదా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వస్తున్నారని పట్టణంలోని షాపులు మూయించడం, స్కూళ్లకు సెలవులు ఇవ్వటం, రైతులకు వారి పనులు సాగకుండా కరెంటు నిలిపివేయడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కుటుంబం దశాబ్దాల కాలం నుంచి ఎమ్మెల్యేలుగా పనిచేస్తున్నా రోడ్ల మరమ్మత్తుల గురించి ముఖ్యమంత్రిని అడగడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మాచర్ల పట్టణంలో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేస్తామనడం సంతోషకరమని, పనులు త్వరగా ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస రామాంజనేయులు, మాచర్ల నియోజకవర్గ సమన్వయ కర్త నక్షత్రపు ప్రసాదరావు జనసేన పార్టీ నాయకులు, గుండెబోయిన సాంబశివరావు,మాచర్ల మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, దుర్గి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, వెల్దుర్తి మండల అధ్యక్షులు కేశనపల్లి కృష్ణ బాబు, కారంపూడి మండల అధ్యక్షులు షేక్ మదీన్, పార్టీ నాయకులు లాల కృష్ణ, కొప్పుల వెంకటరమణ ,వినోద్ అంకారావు, హరిష్, సురే బాల సుబ్బారావు ,రుద్రాల రవిగోబ్బూరి లక్ష్మణు డు,అంజి, ప్రతాప్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## జనసేన జండా ఆవిష్కరణ



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజ రమేష్ అధ్యక్షతన ఎడ్లపాడు మండలం, కొండవీడులో గ్రామ జనసేన పార్టీ నాయకులు తోట సాయి కృష్ణ మిత్రబృందం ఆధ్వర్యంలో గురువారం జనసేన జెండా ఆవిష్కరణ జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ఇరు పార్టీలు పనిచేయాలని కోరారు. నియోజకవర్గ సమన్వయకర్త రాజా రమేష్ మాట్లాడుతూ చిలకలూరిపేటలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న మంత్రి విడదల రజిని బోయపాలెం నుండి కొండవీడుకు వెళ్లే రహదారి చూస్తే ఎంత బాగా అభివృద్ధి చేశారో అర్థం అవుతుందని అన్నారు. రహదారులు పూర్తిగా దెబ్బతిని గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.

## 'బాల, బాలికలు ఉన్నతమైన స్థితికి ఎదగాలి'



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: బాల బాలికలు వారికి ఉన్నటువంటి హక్కులు, అవకాశాలను అర్థం చేసుకొని ఉన్నతమైన స్థితికి ఎదగటానికి మంచి బాటలు వేసుకోవాలని సత్తెనపల్లి మండలం విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమము దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ... బాల్యంలో పెళ్లిళ్లు భావితరాలకు ఉరితాళ్ళు, బాల్యవివాహాలు అంతం చేద్దాం, భారత ప్రభుత్వం చట్ట ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు లోపు, మగ పిల్లలకు 21 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారికి పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఐసిడిఎస్ అసిస్టెంట్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ టి సంతోష్ కుమారి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ఉద్యోగాలు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని, ఎదగడానికి నీ మీదే ఆధారపడి ఉంటుందని వారికి, పెళ్లిళ్లు చేసుకుంటే సరైన నిర్ణయాలు తీసుకోలేరు మానసికంగా, సర్దుబాటు సమస్యలు, సంపాదనలో స్థిరపడకపోవడం వలన సామాజిక వేకులత, పిల్లల ఆలనా పాలన చూసుకో లేకపోవడం, రక్తహీనత, అవయవాలు సరిగా లేని బిడ్డలు జన్మించడం, మాత శిశు మరణాలు, లైంగిక వ్యాధులు, బాల, బాలికలకు కుటుంబ ఆదరణ లేకపోవడం, అత్తవారింటి చిన్నచూపు, శారీరక హింస లైంగిక హింస, సామాజిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఎదురవుతాయన్నారు. సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ నలమాల సుమిత్ర మాట్లాడుతూ... ప్రభుత్వం పిల్లలకు చదువుకునే విధంగా కేజీ నుండి పీజీ వరకు చదువుకునే సమయంలో అమ్మఒడి, పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజన పథకం లాంటి అవకాశాలు కల్పించిన పుడు ఈ అవకాశాన్ని బాలికలు ఉపయోగించు కొని వారు బాగా చదువుకొని మంచి భవిష్యత్తులో అవకా శం ఉంటుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్ర మంలో బాలికల గురుకుల వైస్ ప్రిన్సిపాల్ సుజాత, మం డల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, టీచర్ పద్మ, బాలికల జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థిని.. విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎవరైనా కాలరాస్తే చట్టపరమైన చర్యలు



నకరికల్లు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ, గిరిజనులకు, రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎవరైనా కాలరాస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుంటూరుజిల్లా ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ అధికారి సిబిడి ఎస్పీ కేజీవి. సరిత తెలిపారు. మండల కేంద్రమైన నకరికల్లులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎస్సీ ఎస్టీ షెడ్యూల్ కులాలు,తెగల చట్టాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిబిడి ఎస్ పి సరిత మాట్లాడుతూ సమాజంలో ఉన్నతంగా, స్వేచ్ఛగా జీవించడానికి ఎస్సీ, ఎస్టీ,మరియు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించిందని అన్నారు. వారి యొక్క మనోభావాలను ప్రాథమిక హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం రూపొందించిందని దాని ద్వారా వారి యొక్క హక్కులను పోరాడి సాధించుకోవచ్చని తెలిపారు. చట్టాలు ఎవరి చుట్టాలు కాదని చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. ఆడ, మగ,వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క ఆడపిల్ల ఆర్థిక స్వాతంత్ర సాధించాలన్నారు. అలాగే ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబిడి గుంటూరు డిఎస్పి వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి డి.ఎస్.పి. బి ఆదినారాయణ, సిబిడి సీఐ సత్యనారాయణ, తేజోవతి, సత్తెనపల్లి రూరల్ సీఐ ప్రేమయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఝాన్సీ లక్ష్మీ, తాహసిల్దార్ సగేష్,ఎస్సైలు రాజేష్ పాల్గొన్నారు.

## 'కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి'

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతు,రైతు కూలీలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు తీసుకోవాలని చిలకలూరిపేట మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకలూరిపేట మండల డిప్యూటీ తహసిల్దార్ ఎన్.రవికుమార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. రాష్ట్రంలోనే తొలి ఎత్తిపోతల పథకంతో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎత్తిపోతల పథకాలు ప్రస్తుతం ఎండిపోతున్న పంటలను చూసి ఏమీ చేయలేని దుస్థితిని చూసి వాపోతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆవేదనతో అన్నారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులతో పాటు కృష్ణా జలాలు అందక పోవడంతో సాగునీరు లేక మొక్కలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం పంట. నష్ట పరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ సాగునీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పాలనా కాలంలో కరువు పరిస్థితులను అధిగమించడానికి మేధా మధనం చేపట్టారని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రంలోని కరువు పరిస్థితులను అధిగమించడం కోసం మరోసారి మేధ మధనం కార్యక్రమాన్ని చేపట్టడం ఉత్తమ మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు గోవిందు శంకర్ శ్రీనివాసన్ ,ఉప్పుటూరి అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మర శ్రీహరి, షేక్ ఖాజాబుడే, జరుగుల సుబ్బారావు కుమ్మర నాగరాజు, షేక్ బాజీ, షేక్ నాగూర్ వలి, అల్లం సుబ్బారావు, మాదా శివ ప్రసన్న బాబు యువజన కాంగ్రెస్ నాయకులు అన్నపురెడ్డి ఈశ్వర్ కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు, గోళ్ళ మూడి జీవన్, భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా, పార్టీ నాయకులు పల్లె పోగు రాజు మిరియాల వెంకటరత్నం పుల్లగూరచంద్ర షేక్ బుడ్డే కోవూరు రాజా తదితరులు ఉన్నారు.

## సహకార సంఘాలతోనే రైతులు అభివృద్ధి

ఈపూరు మేజర్‌న్యూస్: మండలంలోని సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో 70వసహకార సంఘం వారోత్సవాలను ఈపూరు సొసైటీ కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఈపూరు సొసైటీ చైర్మన్ బొల్లా రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రైతులకు పంట రుణాలు ఇవ్వడంతో పాటు తక్కువ ధరలకు పురుగుల మందులు పశువుల దానా అందజేస్తున్నా మన్నారు. ప్రతి రైతు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో సహకార సంఘాలు రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం, మొక్కజొన్నలను అమ్ముకునేందుకు సొసైటీలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా సహకార సంఘాల అభివృద్ధి కోసం పెట్రోల్ బంకులు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా వచ్చిన లాభాలతో రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ డివిజన్ ఆఫీసర్ పి వెంకటేశ్వర్లు,,మండల ఇన్చార్జి కే రవి, సీఈఓ పోక కోటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## సి సి ఈ యాప్‌పై రైతులకు శిక్షణ

నకరికల్లు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నకరికల్లు రైతు భరోసా కేంద్రం 1లో గ్రామ వ్యవసాయ సహాయకులకు గురువారం మండల స్థాయిలో ఖరీఫ్ 2023 పంట కోత ప్రయోగాల గురించి, వాటిని సి సి ఈ యాప్ నందు నమోదు చేయుట పై నకరికల్లు మండల ఏ ఎస్ ఓ కోటేశ్వరరావు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా సహాయ వ్యవసాయ సంచాలకులు పిడుగురాళ్ళ బత్తుల శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఖరీఫ్ 2023 ఈ క్రాప్ నమోదు అయినటువంటి రైతులందరికీ భౌతిక రసీదులను అందజేయాలని రైతు భరోసా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే దేవదాసు మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల వివరాలను తప్పనిసరిగా సీసీఈ యాప్ నందు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోనే అన్నీ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బందికి శిక్షణ



ఈపూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఈపూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు మాట్లాడుతూ పంటల నష్టాన్ని పంట కోత ప్రయోగం ద్వారా అంచనా వేయవచ్చునున్నారు. అప్పుడే ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం, పంటల భీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెస్ఓ నాగ శ్రీను,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైదా కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేసిన యరపతినేని



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని జానపాడు గ్రామంలో ఇటీవల మరణించిన సయ్యద్ సైదా చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు.

# షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన

పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ నవంబర్ 16 – మండలంలోని కరాలపాడు గ్రామంలో షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ చల్లా శివారెడ్డి, ఎంపీటీసీ అనుబోతుల గురవారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మద్దసాని రమణారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి,గ్రామ కన్వీనర్ షేక్ కుంకలగుంట అబ్దుల్లా, కళాయి ఇస్మాయిల్, కుంకలగుంట ఇస్మాయిల్, మోతాదు పెద్ద మాబు, సర్పంచ్ గడ్డం వలి, కుంకలగుంట గౌసారీఫ్, చల్లా రంగారెడ్డి,చల్లా సూరారెడ్డి, పందిళ్ళ సైదారెడ్డి, ఆవుల నాసర్రెడ్డి,కుంకలగుంట గని,నాదెండ్ల బాబు సుభాని, ముజావర్ ఖాసిం,సైదా బుడే, ఖలీల్, అబ్బాస్, సయ్యద్ మస్తాన్ వలి, పెద్ద సైదా,కళాయి సైదావలి,



గౌస్, అబ్దుల్ రషీద్, ఉమర్, బిలాల్, మేడికొండూరు చిన్న జానీ, బేల్దారి మేస్త్రి గని,జాను,బెల్లంకొండ కరీం,షేక్ రఫీ,బండ్ల మస్తాన్ వలి,కట్టుబడి కాసిం సైదా,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు ద్వారా విజ్ఞానం పెరుగుతుంది





ఈపూరు మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు మండలంలోని ఈపూరు, ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయాలలో గురు వారం విద్యార్థులకు వ్యాచరసిం పోటీలు నిర్వహిం చారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని ఈపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం రామకృష్ణారెడ్డి అన్నారు. నేను గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని గవర్నమెంట్ ఉద్యోగాన్ని పొందాలని ఆయన విద్యా ర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాధురి వేణు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఈపూరు శాఖ మేనేజర్ డి రాజేష్, యూనియన్ బ్యాంక్ ఆర్డీవో చింతా హనీమిరెడ్డి, గ్రంథాలయ అధికారులు గంటా శ్రీనివాసరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఒప్పిచర్లలో పురుగు మందుల షాపులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



కారంపూడి రూరల్, మేజర్‌న్యూస్: కారంపూడి మండ లం ఒప్పిచర్లలో ధనమల్లేశ్వర ఫెర్టిలైసెర్స్ షాపులో అనుమతులు లేకుండా నాసిరకంగా పురుగు మందు లను అమ్ముతున్నారన్న సమాచారంతో విజిలెన్స్ అధికా రులు దాడులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదే శాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో రీజనల్ విజిలెన విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్ల లో ధన మల్లేశ్వర ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్ షాపులో తనిఖీలు చేయగా ఏ విధమైన నాసిరకం పురుగు మందులు కాన రాలేదు. కానీ కొన్ని పెస్టిసైడ్/ బయో స్టిములెంట్స్ స్టాక్‌కు ప్రిన్సిపల్ సర్టిఫికెట్(+2) లేనందున, రూ.5.19,795 విలువ గలిగిన 265.8లీటర్ల పెస్టిసైడ్స్ / బయో స్టిము లేంట్స్‌కు అమ్మకాలను నిలుపుదల చేశారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ రామ చంద్రయ్య స్తానిక వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైనీడ్స్ ఏపీ టు జగన్ కార్యక్రమం



నకరికల్లు, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు, వైనీడ్స్ ఏపీ టు జగన్ కార్యక్రమం చల్లగుండ గ్రామం లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటూరు నిమ్మకాయల రాజనారాయణ, మండల కన్వీనర్ భవన రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటి సభ్యులు జయ హరీష్, ఎంపీటీసీ సభ్యులు ,సర్పంచ్, వైస్ ఎంపీపీ, పిఏసిఎస్ ప్రెసిడెంట్ అలాగే సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా జరిగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల డిస్ప్లే బోర్డులని ఆవిష్కరించారు. సంక్షేమ కార్యక్రమాలు కింద 28 కోట్లు డి బి టి ద్వారా ఖర్చు చేయగా, నాన్ డిబిటి కింద 8 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలు కింద నాలుగు కోట్లు మొత్తం 40 కోట్ల పైచిలుకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చల్లగుండ్ల గ్రామ సచివాలయ పరిధిలో జరిగినట్లు తెలిపారు.

## దేశాభిమానాన్ని విద్యార్థులు చిన్నతనం నుండి అలవర్చుకోవాలి

### పల్నాడు జిల్లా గ్రంధాలయ సంఘం అధ్యక్షులు ఈదర గోపీచంద్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దేశాభిమానాన్ని విద్యార్థులు చిన్నతనం నుండే అలవర్చుకోవాలని పల్నాడు జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు ఈదర గోపిచంద్ అన్నారు. గ్రంథాలయ 56వ వారోత్సవాల పురస్కరించుకొని గురువారం సత్తెనపల్లి పరిసరాలలోని పలు జిల్లా పరిషత్ హైస్కూళ్ళను ఆయన సందర్శించి, గ్రంథాలయాలు, పుస్తక పఠనం యొక్క ప్రాధాన్యతలను వివరించారు. ముఖ్యంగా గాంధీ చరిత్రను, స్వాతంత్ర్య ఉద్యమసాహిత్యాన్ని అధ్యయనం చేయాలని తద్వారా విద్యార్థులు చిన్న తనం నుండే దేశాభిమానాన్ని పెంచుకోవాలని పిలుపు నిచ్చారు. సత్తెనపల్లి శాఖా గ్రంథాలయం, బెల్లంకొండ, రాజుపాలెం ధూళిపాళ్ల పాఠశాలల గ్రంథాలయాలను సందర్శించి దాతలు ఇచ్చిన విలువైన పుస్తకాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ వారోత్సవాలలో భాగంగా గాంధీ పుస్తకాలపై విద్యార్థులకు పరీక్ష నిర్వహించాల్సిందిగా కోరారు. సత్తెనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి వాణి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు–శాంతి (బెల్లంకొండ),శైలజ (రాజుపాలెం), పెద్దన్న కుమార్ (ధూళిపాళ్ల), ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఈ కలయిక : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది రాబోయే రోజుల్లో ఇరు పార్టీలు కలిసి ప్రజల్లోకి వెళ్లే విధంగా భవిష్యత్ కార్యాచరణను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన గుంటూరు తూర్పు సమన్వయ కమిటీ ఇంచార్జి నేరెళ్ల సురేష్ గారు ,టీడీపీ రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్ గారు, చిట్టబత్తిన శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ గారు, జాగర్లమూడి శీను గారు, జనసేన నాయకులు మార్కండేయులు గారు, నాగవల్లి గారు మరియు టిడిపి మరియు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికలకు వెళ్ళబోతున్నారని ప్రజల్లో చైతన్యాన్ని నింపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి టిడిపి జనసేన పార్టీలు కలిసి పని చేయబోతున్నాయని .. అలాగే ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈరోజు టిడిపి జనసేన సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాబోయే రోజుల్లో చేప ట్టబోయే కార్యక్రమాలపై అజెండాలను చర్చిం చుకోవడం జరిగిందని ఇరు పార్టీల వారు ఉమ్మడి గా వార్డుల్లో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమాల్లో, నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటంలో, అలాగే స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అరాచకాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూ చార్జీ తయారు చేస్తామని , ఇరు పార్టీల్లోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల విభాగాల్లో ఏ కార్యక్రమాలు జరిగినా కలిసి పాల్గొంటారని ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించు కుంటారని ప్రభుత్వ వైఫల్యం ఎండగాడుతో ఏ కార్యక్రమం చేసిన ప్రతి ఒక్క టిడిపి నాయకుడు జనసేన నాయకుడు తప్పనిసరిగా పాల్గొంటారని గుంటూరు తూర్పు లో వైసిపి నాయకులను ఈసారి ఇంటికి పంపుతామని తెలియజేశారు. జనసేన నాయకులు నేరెళ్ల సురేష్ గారు మాట్లాడుతూ ఈరోజు జనసేన టిడిపి పార్టీలు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాటంలో ప్రజాస్వామ్య రక్షణకు కలిసి పని చేయబోతున్నాయని గుంటూరు తూర్పులో టిడిపి జనసేన కార్యకర్తలు అందరం ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ప్రజలకు తెలియజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రగొపు నాగేశ్వరావు గారు, యాల్లావుల అశోక్ గారు, బత్తిన శంకర్, వేములకొండ శ్రీనివాసరావు, శ్రీను నాయక్, గుడిపల్లి వాణి, విజయలక్ష్మి, జమీర్, మహంకాళి నరసింహ రావు, కొనకళ్ళ సత్యం, కేవీపీ హుస్సేన్, ముకుందరావు,అన్వర్, రఫీ, మల్లంపూడి శ్రీనివాసరావు, గొల్ల ప్రభాకర్, మురళి, నరేంద్ర, సురే శ్రీను, పాటిబండ్ల బలరాం, అబ్దుల్ సలీం, హాఫీజ్, అరవపల్లి శ్రీనివాసరావు, జాబి, ఉస్మాన్, జనసేన నాయకులు:- రోశయ్య,కిషోర్ కుమార్, నాగమల్లేశ్వరరావు, రేణుక రాజ్,, అల్లా నాని, హరిసుందర్,ఆకుల ప్రసాద్,నరేష్, దుర్గాప్రసాద్, సోమశేఖర్, జడ సురేష్, కార్తీక్, సుధా నాగ రాజు, బిందెల నవీన్ బాబు, రమాదేవి, సుజాత, నాగేంద్ర, శాంతి కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్ర విజయ వంతంపై ఎమ్మెల్యే రోశయ్య వైసిపి శ్రేణులకు కృతజ్ఞతలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరులో ఎన్నడూ లేని విధంగా కానీ విని ఎరుగని రీతిలో పొన్నూరులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసిన పొన్నూరు నియోజకవర్గ ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ ప్రజలందరికీ పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. గురువారం సాయంత్రం పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మరోసారి రాష్ట్రంలో అధికారం చేపట్టబోతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరులో విజయ బావుటా ఎగుర వేస్తుందని చెప్పారు. ఈ బస్సు యాత్ర ద్వారా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ జరిగిన లబ్ధి గురించి వివరించే గొప్ప బృహత్తర కార్యక్రమం అన్నారు. పొన్నూరు నియోజకవర్గ ప్రజానీకానికి దాదాపు 1524 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చామన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రముఖ స్థానం కల్పిస్తూ పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వమే అని ఆయన నొక్కి వక్కాణించారు. గత ప్రభుత్వంలో ధూళిపాళ్ల నరేంద్ర ఏ అభివృద్ధి చేయకపోగా దుష్ప్రచారాలు చేస్తూ ప్రతి అభివృద్ధి పనికి ఆటంక పరుస్తూ తన ఉనికి కోసం పాటుపడు ఉన్నారని అన్నారు. రోడ్డు వైడెనింగ్ కు మేము చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పని పూర్తి చేసి రోడ్డు వైడెనింగ్ కు సహకరించిన భవన యజమానులకు తప్పనిసరిగా న్యాయం చేసి తీరుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ చేసిన విమర్శలపై ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నిప్పులు చెరగారు .నరేంద్ర కుమార్ ఎన్ని అబద్ధపు విష ప్రచారాలు చేసిన జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సంఘం డైరీ ద్వారా నరేంద్ర కొట్టేసిన కోట్లాది రూపాయలను కక్కిస్తామన్నారు. వందలాది కోట్ల రూపాయలు బోనస్ రూపంలో కొట్టేయడానికి నువ్వు చేయని దాదాగిరి, గుండా గిరి లేదని, క్రిమినల్ పనులన్నీ గురించి అందరికీ తెలుసునన్నారు. నీవు నీతులు చెప్పే స్థితికి వెళ్ళిపోయావు.. అమూల్ సంస్థ రాకపోతే నీ మోసాలకు అంతే లేదు. ఆ కొట్టేసిన డబ్బులు ను డివిసి ట్రస్ట్ కు తరలించి నీవు చేయని గూండా రాజకీయం తెలియనిది కాదా? జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు ఉందా నరేంద్రా? అని ఆయన ప్రశ్నిం చారు .పొన్నూరు నియోజకవర్గా నికి నువ్వు చేసిన అభివృద్ధి శూన్యం. ఇది పొన్నూరు నియోజకవర్గ ప్రజలం దరికీ జగమెరిగిన సత్యం. నీకు సిగ్గు లేదు, మన స్సు అంతకంటే లేదు. నియోజ కవర్గ ప్రజలను నిండా ముంచిన చరిత్ర.. నీవా నీతులు మాట్లా డేది? అంటూ ఆయన విమర్శలు సంధించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంవి మహమ్మద్, రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, బీసీ నాయకు లు కొల్లేరు శ్రీనివాస రావు, ప్రగడ వీరభద్ర బాలా జీ, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మాము, మాజీ కౌన్సిలర్లు ఎం అనిలా కుమారి, షేక్ షర్మిల, డి. గోపి, ముప్పర్తి ప్రమీల, మంద్రు అనిత గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు తో పాటు పట్టణ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పొన్నూరు శాఖ గ్రంథాలయంలో ఘనంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి .దీనిలో భాగంగా గురువారం గ్రంథాలయోద్య మకారుల సంస్మరణ సభను బ్రాంచ్ లైబ్రేరియన్ జి కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.గ్రంథాలయ ఉద్యమ కారులు అయ్యంకి వెంకటరమణయ్య, రంగనాథన్ల చిత్ర పటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కృష్ణమోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేందుకు ప్రజలను విజ్ఞానవంతులను చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ,అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయ యాత్రను చేపట్టారన్నారు .తద్వారా గ్రామాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసినందున గ్రంథాలయ పితామహుడుగా అయ్యంకి వెంకట రమణయ్య రంగనాథన్ లను కీర్తిస్తున్నారని తెలిపారు .గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పలువురు గురించి గ్రంథాలయాలకు చేసిన కృషిని విద్యార్థులకు ,పాఠకులకు వివరించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు శాఖ గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు శాఖ గ్రంధాలయ అధికారి టీ గిరిధర్ కుమార్ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాల బాల బాలికలకు ప్రక్తృత్వ పోటీలు నిర్వహించడమైంది అన్నారు.ఈ పోటీలుకు ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్ చిరంజీవి జడ్జి గా వ్యవహరించారు.

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: విశాఖ పట్టణం కలెక్టరేట్లో మైనారిటీ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి కలెక్టరేట్లో గురువారం ఏర్పాటు చేసిన సమా వేశంలో స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల హాజరయ్యారు. మర్యాద పూర్వకంగా షేక్ సైపుల్ల విశాఖపట్నం కలెక్టర్ ను కలిసి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ సైపుల్ల మాట్లాడుతూ మైనారిటీలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి ముందుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కమిషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇరువురు అరెస్ట్

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరం గుజ్జనగుండ్ల నాల్గవ లైను, మసీదు వీధిలో జరిగిన మాషాధ ఆదినారాయణ హత్య కేసులో ఇద్దరు వ్యక్తులను గురువారం పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. స్వల్ప వివాదం నేపథ్యంలో ఈనెల 8వ తేదీన ఇంట్లో నిద్రిస్తున్న ఆదినారాయణ పై బందరాయితో ఇరువురు వ్యక్తులు దాడి చేశారు. సంఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను మృతి చెందాడు. ఈ కేసుకు సంబంధించి షేక్ అబ్దుల్ షరీఫ్ ఏ అబ్దుల్లా, 4వ లైను, గుజ్జనగుండ్ల, షేక్ బాజీ ఏ ఎర్ర బాజీ, క్రోసూరు అను ఇద్దరు ముద్దాయిలుగా పోలీసులు గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో నిర్దేశిత లక్ష్యాల మేరకు సక్రమంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్, వికసిత్ భారత్ సంకల్పయాత్ర, క్యాస్ట్ సర్వే, హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల సేవలు, వ్యవసాయం, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ తదితర అంశాల పై ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సచివాలయాల్లో సంబంధిత ప్రాంతాల్లో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందిన లబ్ధిపై రూపొందించిన బోర్డుల ఆవిష్కరణ, లబ్ధిదారులకు బుక్ లెట్ ల పంపిణీ సక్రమంగా జరిగేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో నిర్వహించనున్న క్యాస్ట్ సర్వే పై డివిజన్, మండల స్థాయిలోని అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ తో శిక్షణ కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని 258 గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలను నవంబరు 26 నుంచి జనవరి 26 వరకు నిర్వహించేందుకు మండలస్థాయిలో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్మాణ పనులు పూర్తి చేయించి సంబంధిత శాఖల అధికారులకు అందించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో మోహనరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశం







మంగళగిరి మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ పరిధిలోని వై గార్డెన్స్ నందు గురువారం టీడీపీ, జనసేన తొలి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ, జనసేన అధినేతల ఆలోచనలకు అనుగుణంగా రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలను ఉమ్మడిగా చేపట్టాలని తీర్మానించారు. సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు వివరిస్తూ, పలుసమస్యలపై కలసి పనిచేసే విధంగా కార్యాచరణ రూపొందించు కున్నారు. రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, కరువు పరిస్థితిపై చర్చించారు. ప్రతి 15 రోజులకు ఉమ్మడిగా మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. టీడీపీ, జనసేన పార్టీ సానుభూతి పరుల ఓట్ల తొలగింపు, దొంగ ఓట్లను పోలింగ్ బూత్?ల వారీగా క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తీర్మానించారు. స్థానిక ఎమ్మెల్యే, ఆ పార్టీ ప్రజా్ర పతినిధుల అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగ డదామని తీర్మానించా రు. 18,19వ తేదీలలో నియోజకవర్గంలోని రోడ్ల దుస్థి తిపై ఉమ్మడిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త నందం అబద్దయ్య మాట్లాడు తూ రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దెదింపడమే టీడీపీ, జనసేన ఉమ్మడి లక్ష్యమన్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకువెళ్లేం దుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, వైసీపీ నాయకు ల అరాచకాలు, దాష్టీకాలను ఎదుర్కొనేందుకు సమష్టిగా పోరా డుతామన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయం, స్థానిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించ నున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామ కృష్ణారెడ్డి ఇసుక, మట్టిని దోచుకు తింటున్నారని ఆరోపించారు. నియోజ కవర్గ జనసేన ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ, జనసేన అధినేతల ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడంతో పాటు కలిసి శ్రమించి ఉమ్మడి అజెండాను ప్రజల్లోకి తీసుకువెళ్ళతామన్నారు. ఒకరికొకరు గౌరవించు కుంటూ ముందుకు సాగుతామన్నారు. ఈనెల 17 నుంచి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా టీడీపీ, జనసేన శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ఉమ్మడి మెనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. 18,19వ తేదిల్లో రోడ్ల దుస్థితిపై నిరసనలు చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ సైకో పాలనతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. చంద్రబాబు నాయుడును నమ్మి 33 వేల మంది రైతులు రాజధానికి భూములిచ్చారన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగిస్తూ ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టీడీపీ, జనసేన కలయికతో ఓటమి జ్వరం పట్టుకుందన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడితే ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనకు ప్రజలు త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా చరమగీతం పాడి, టీడీపీ, జనసేన కూటమికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలనే ఉద్దేశంతోనే జనసేన, టీడీపీ పొత్తు పెట్టుకున్నాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరికి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి హానికారం అన్నారు. వైసీపీ నాయకులు ఏపీని గంజాయి రాష్టంగా మార్చేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. టీడీపీ-జనసేన నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సమన్వయంతో ముందుకు వెళ్ళుతున్నట్లు తెలిపారు. కూటమి విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించడమే లక్ష్యమన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపులతోనే కాలక్షేపం చేసిందని విమర్శించారు. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఉందని, దీన్ని ఓటు రూపంలో మలుచుకునేలా అందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు మున్సిపల్ అధికారుల దాష్టీకం



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పట్టణంలో వైసీపీ పార్టీకి సంబందించిన వ్యక్తులు కొంతమంది మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై పశ్చిమ నియోజకవర్గంలో (ఫోరమ్ 7) ని అడ్డం పెట్టుకొని 989 ఓట్లను రద్దు చేసే కార్యక్రమం చేపట్టారు. ఒక్కో వ్యక్తి సుమారు 150 నుండి 200 దాక ఓట్ల రద్దుకి అప్లికేషన్లు సమర్పించారు. ఒక వ్యక్తి దగ్గర నుండి 5 ఓట్ల వరకు మాత్రమే రద్దు కొరకు పరిశీలించందుకు వారి అభ్యర్ధన స్వీకరించే అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ చెప్తుంది. వారు సమర్పించిన ఓట్లలో 10% గనక తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటె ఆ అప్లికేషన్ ని పూర్తిగా రిజెక్ట్ చేసేయాలని ఎలక్షన్ కమిషన్ చెపుతుంది, దాన్ని తుంగలోకి తొక్కి ఒక్కో వైసీపీ పార్టీ వ్యక్తి సుమారు 200 ఓట్లను రద్దు చెయ్యాలని అప్లికేషన్ పెట్టడం, దానికి అధికారులు డోర్ టూ డోర్ తిరిగి 980 ఓట్లకు సంబంధించి ఆ వ్యక్తులు ఇక్కడే ఉన్నారు అని ఎంక్వయిరీ చేసుకున్నారు. మరలా అధికారులే ఆ సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చి మధ్యాహ్నం మూడు గంటల కల్లా మున్సిపల్ కార్యాలయానికి రావాలంటూ హుకుం జారీ చేసారు. దీని పై జనసేన పార్టీ – టీడీపీ ఆధ్వర్యంలో ఈ రోజు వారు చెప్పిన మూడు గంటలకు బాధితులు కొందరిని తీసుకువెళ్లి మునిసిపల్ అధికారులను ప్రశ్నించడం జరిగింది. అసలు ఏ అధికారం ఉందని 150–200 ఓట్లు రద్దుకై పెట్టిన ఫోరమ్ 7 అప్లికేషన్ ను ఈ అధికారులు స్వీకరించారు ? అన్ని ఓట్లను రద్దు చేయాలనీ ఎవరైనా అప్లికేషన్ పెడితే చట్టప్రకారం ఆ అప్లికేషన్ చెల్లదు. అయినా కూడా అప్లికేషన్లు స్వీకరించి, డోర్ టూ డోర్ ఎంక్వయిరీ చేసారు. 980 ఓట్లకు సంబందించిన వ్యక్తులు ఉన్నారు అని తెలిసినా కూడా వారికీ నోటీసులు ఎందుకు ఇచ్చారు ? వారిని మునిసిపల్ కార్యాలయానికి రావాలని ఎందుకు హుకుం జారీ చేశారు ? మున్సిపాలిటీ కి పిలిపించి స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులతో బెదిరించి బాధితుల నోర్లు మూపించేద్దామనే కుట్రకి శ్రీకారం పలికారు. అసలు వయసు పైబడ్డ వారు, తీర్ధ యాత్రలకో.. మరో కార్యక్రమానికో బయట ఊర్లకు వెళ్లిన వారి పరిస్థితి ఈ అధికారులు ఎందుకు అర్ధం చేసుకోరు. బాధితులకి న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ టీడీపీ అండగా ఉంటాయి. ఈ ఓట్ల లెక్కింపు విషయంలో తప్పు చేసిన అధికారులపై చట్టపరమైన చేర్యలు తీసుకునే వరకు మేము న్యాయ పోరాటం చేస్తాం.

# శనివారం సాయంత్రం త్రాగునీటి సరఫరాలో అంతరాయం



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని తక్కెల్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ కు సంబంధించి ఉండవల్లి రా వాటర్ పంప హౌస్ నుండి త్రాగునీరు సరఫరా చేయు ప్రధాన పైప్ లైన్ మీద ఫ్లో మీటర్ బిగించు నిమ్మిత్తం ఉండవల్లి పంప్ హౌస్, హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంట్లు శనివారం సాయంత్రం పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని, దీని వలన నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం సరఫరా నిలిపివేయడం జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరానికి మెరుగైన త్రాగునీరు సరఫరా జరిగేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, రానున్న వేసవికి ముందే త్రాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేసామన్నారు. ఉండవల్లి నుడి వచ్చే ప్రదాన పైప్ లైన్ పై ఫ్లో మీటర్ బిగింపు పనుల వలన నగరంలోని ఐపిడి కాలని, గుజ్జనగుండ్ల, విద్యా నగర్, హనుమయ్య నగర్, నల్ల చెరువు, శ్రీనివాసరావు తోట, తారకరామ నగర్, ఏటి అగ్రహారం, బిఆర్ స్టేడియం, ఎల్.బి.నగర్, గోరంట్ల, అడవి తక్కెల్లపాడు, రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గాంధీ నగర్, జిల్లా కోర్ట్ కాంపౌండ్, మిర్చి యార్డ్, హౌసింగ్ బోర్డ్ కాలని, శ్యామల నగర్, రెడ్డి పాలెం రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాలకు శనివారం సాయంత్రం నీటి సరఫరా నిలిపివేయబడుతుందని, ఆదివారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు.

# చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పై హైకోర్టు కీలక నిర్ణయం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కిల్ స్కాంలో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసుకున్న రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఇవాళ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు లాయర్లకూ, ప్రభుత్వ న్యాయవాదులకూ మధ్య వాడీవేడీ వాదనలు సాగాయి. స్కిల్ కేసులో రిమాండ్ లో ఉంటున్న చంద్రబాబుకు ఆరోగ్య సమస్యల కారణంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో ఇవాళ రెగ్యులర్ బెయిల్ పై వాదనలు సాగాయి. ఇవాళ ముందుగా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. చంద్రబాబు మెడికల్ రిపోర్టులలో తప్పులు ఉన్నాయని వాదించారు. మూడు 10 రూపాయలు నోట్లు ఉపయోగించి హవాలా ద్వారా స్కిల్ స్కాంలో కోట్లు చేతులు మార్చారని పేర్కొన్నారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా హైదరాబాద్‌కు ఈ మొత్తం తరలించారని కోర్టు దృష్టికి తెచ్చారు. బోస్ అనే వ్యక్తి ఫోన్ మెసేజ్‌ల ద్వారా ఈ విషయం వెల్లడైందన్నారు. బోస్, ఖన్వేల్కర్ మెసేజ్‌ల ఆధారంగా మొత్తం డబ్బు హైదరాబాద్ చేరినట్లుగా తేలిందని, సీమెన్స్ సంస్ధ ఈ విషయం నిర్ధారించిందన్నారు. అనంతరం చంద్రబాబు లాయర్ సిద్ధార్ధ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఇందులో ఆయన ఎన్నికలకు ముందు కావాలనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బెయిల్ పై విచారణ జరుగుతున్న తరుణంలో స్కిల్ కేసు మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదని కోర్టును కోరారు. అలాగే ఈ కేసుపై 2018 నుంచి విచారణ జరుగుతున్నట్లు చెప్తున్నారని, అటువంటప్పుడు ఇప్పుడు హడావిడిగా విచారణ జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సీమెన్స్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేయకుండానే ఫోరెన్సిక్ ఆడిట్ ముగించిన విషయాన్ని కూడా కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై తీర్పును రిజర్వు చేసింది. త్వరలో ఈ తీర్పు ఎప్పుడు ప్రకటిస్తుందే హైకోర్టు వెల్లడించనుంది. ఇప్పటికే చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై ఉన్నందున ఈ గడువు ముగిసేలోపు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ పై తీర్పు ప్రకటించే అవకాశం ఉంది. మధ్యంతర బెయిల్ పై ఉన్న చంద్రబాబుపై ఇతర కేసుల్లో చర్యలు తీసుకోబోమని హైకోర్టుకు సీఐడీ కూడా హామీ ఇచ్చింది.